జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :227 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 02 మే 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక
CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి
పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్
టారిఫ్
బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/-
బ్లాక్ & వైట్ పేజీ
బ్యాక్ పేజీ : 20,000/-
ఇన్నర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ పేజీ : 30,000/-
ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.


2లో..

## అంతర్జాతీయ పరిణామాల ప్రభావం
2వేలు తగ్గిన బంగారం ధర



2లో..

## జీఎస్టీ వసూళ్లలో రికార్డు
గతేడాదిని మించి వసూళ్లు

# రైతులను పారిశ్రామికవేత్తలను చేస్తా



**మహిళలు కూడా అన్నిరంగాల్లో రాణించాలి**
**యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి**
**175 నియోజకవర్గాల్లో చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటు**
**నెల్లూరు పర్యటనలో పలు అభివృద్ధి పనులకు బాబు ప్రారంభం**

నెల్లూరు: రైతుల్ని పారిశ్రామిక వేత్తలను చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త ఉండాలని, దీనిని సాధించేందుకు అండగా ఉంటామన్నారు. మహిళలు కూడా పరిశ్రమలు పెట్టి ఆదాయాన్ని ఆర్జించాలని, మహిళలను కూడా అన్ని విధాలా ప్రోత్సహిస్తామన్నారు. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువత ఎదగాలని అన్నారు. పారిశ్రామిక పార్కులలో పరిశ్రమలను తెచ్చే బాధ్యత ఎమ్మెల్యేలదే అని, పరిశ్రమలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. యువత ఆలోచనా విధానంలో మార్పు రావాలిని .. ఉద్యోగాలు చేయడం కాదు, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువత ఎదగాలని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. నెల్లూరు జిల్లాలో ఏర్పాటు- చేసిన ప్రజావేదికపై సీఎం మాట్లాడారు. అమరావతిలో భూములు ఇచ్చిన వారికి ప్లాట్లను అభివృద్ధి చేసి ఇస్తున్నాం, దీనివల్ల వారు కోటీశ్వరులు అవుతారు. ఎన్నో విద్యా సంస్థలకు భూములు ఇచ్చాం. నేను చేపట్టిన ఎన్నో ప్రాజెక్టులకు సంబంధించి ఏ రైతుకూ అన్యాయం చేయలేదు. అభివృద్ధిని సహించలేని కొందరు ఇబ్బందులు పెడుతున్నారు. నెల్లూరు జిల్లాలో తరతరాలుగా వెనుకబడిన యానాది కుటుంబాలను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల పార్కులను ఏర్పాటు చేస్తాం. వీటిలో పరిశ్రమలను తీసుకువస్తాం. వ్యవసాయం తర్వాత పారిశ్రామిక రంగంలో కూడా ఉపాధి అధికంగా లభిస్తుందన్నారు. ఈ పార్కులలో పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తాం. గతంలో నేను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ప్రాధాన్యమిచ్చాను. దానివల్ల ఎందరికో ఉద్యోగాలు వచ్చాయి. ప్రస్తుతం ఏఐ వచ్చింది, భవిష్యత్తు కూడా దీనికే ఉంటు-ంది. రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ కింద అమరావతిలో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం. అదేవిధంగా విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతపురంలలో రీజనల్ హబ్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యా సంస్థలను, పరిశ్రమలను అనుసంధానం చేస్తున్నాం. దీనివల్ల ఎందరికో ఉపాధి వస్తుంది. యువత ఆలోచనా విధానంలో మార్పు రావాలి. విదేశాల్లో తెలుగువాళ్లు వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త ఉండాలి. దీనిని సాధించేందుకు అండగా ఉంటాం.


2లో..

## అమరావతి పునరుజ్జీవం మన అదృష్టం
గన్నవరం నేతలతో మంత్రి అనిత సమీక్ష


2లో..

## కూటమి పాలనలో విచ్చలవిడిగా స్కాములు
ఇసుక, మట్టి, మద్యం ప్రతీదీ మాఫియానే
వచ్చే ప్రభుత్వంలో కార్యకర్తలకు న్యాయం చేస్తా
స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో భేటీలో వైఎస్ జగన్


2లో..

## అప్పన్న సన్నిధిలో ప్రమాద ఘటన విచారణ చేపట్టిన త్రిసభ్య కమిటీ

## ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

### వచ్చే మార్చినాటికి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వేగవంతానికి చర్యలు చేపట్టి 2027 మార్చి నాటికి ఉదండాపూర్ వరకు నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూ సేకరణకు సత్వర చర్యలకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నాం.


2లో..

## భూభారతిపై విస్తృత అవగాహన
పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లామన్న పొంగులేటి

హైదరాబాద్:భూ భారతి పోర్టల్ విస్తృత స్థాయిలో ప్రజల్లోకి వెళ్లిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూ భారతికి అనూహ్య స్పందన లభిస్తుంది. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి అయ్యాయి. 555 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తి చేశాం.. భూ సమస్యలపై ఇప్పటి వరకు 11, 630 దరఖాస్తులను స్వీకరించాం.. ఈ నెల 5వ తేది నుంచి జిల్లాకు ఒక మండలం చొప్పున 28 మండలాలలో భూ భారతిని అమలు చేస్తాం అన్నారు. మార్పుకు నాంది భూ భారతి పోర్టల్.. అయితే, 20 జిల్లాల్లో 45 సదస్సుల్లో స్వయంగా నేనే పాల్గొన్నాను అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.



నెల జీతంలో నిత్యావసరాలు, ఇతర ఖర్చులకు బడ్జెట్ పద్మనాభం వేసుకునే లెక్కల మాదిరి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తానూ లెక్కలు వేసుకుంటున్నానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.




# బడ్జెట్ పద్మనాభంలా లెక్కలేసుకుంటున్నా

గత ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పులు రూ.8.29 లక్షల కోట్లు
రాష్ట్ర రాబడిలో నెలకు రూ.6,500 కోట్లు అప్పులకే పోతోంది
ఆర్టీసీ కార్మికులారా... సమ్మె ఆలోచన వద్దు
కార్మిక దినోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి
సంస్థను కాపాడుకునే బాధ్యత మనదే
గత అప్పులకు వడ్డీల కోసం అప్పులు చేస్తున్నాం
మేడే ఉత్సవాల్లో సిఎం రేవంత్ రెడ్డి

2లో..

కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు- చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు- రాష్ట్రానిక్రి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు..

## బలగాల ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తారా
పహల్గామ్ ఘటనపై వ్యాజ్యంపై సుప్రీం ఆగ్రహం
2లో..



## ఉగ్రవాదులను వెంటాడి వేటాడి పట్టుకుంటాం
కేంద్రమంత్రి అమిత్ షా హెచ్చరిక
2లో..



ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# అంతర్జాతీయ పరిణామాల ప్రభావం

# 2వేలు తగ్గిన బంగారం ధర

హైదరాబాద్: బగారం ధరల పెరుగుదలతో దాదాపు 15శాతంకొనుగోళ్లు పడిపోయాయని నివేదికలు వెల్లడించిన వేళ ధరలు దిగి వచ్చాయి. అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్‌లో ఆల్‌-టైమ్ గరిష్ఠానికి చేరిన బంగారం ధర గత కొన్ని రోజులుగా కాస్త దిగొస్తోంది. అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కాస్త తగ్గుముఖం పట్టడం, రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందానికి సంకేతాలు కన్పించడం, డాలర్ విలువ బలపడుతుండటంతో పుత్తడికి గిరాకీ తగ్గినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. గురువారం ఒక్క రోజే 10 గ్రాముల పుత్తడి ధర దాదాపు రూ.2వేల పైన తగ్గింది. 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.2,180 తగ్గి రూ.95,730 (10 గ్రాములకు) పలుకుతోంది. దాదాపు 10 రోజుల్లో పసిడి ధర దాదాపు రూ.5వేల మేర తగ్గింది. అటు అంతర్జాతీయ మార్కెట్‌లోనూ బంగారం ధర కాస్త దిగొచ్చింది. ప్రస్తుతం ఔన్సు ధర 3,236.94 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దీంతో వరుసగా రెండో రోజు పుత్తడి ధర దిగొచ్చినట్లు- పేర్కొంటు-న్నారు. త్వరలోనే అమెరికా ఆర్థిక గణాంకాలు వెలువడున్నాయి. ఇవి కూడా పసిడి ధరలపై ప్రభావం చూపే అవకాశాలున్నట్లు- తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. అక్షయ తృతీయ సందర్భంగా దేశీయ మార్కెట్లో బుధవారం బంగారానికి గిరాకీ పెరిగింది. అక్షయ తృతీయ విక్రయాలు రూ.12,000 కోట్ల విలువైన 12 టన్నుల పసిడి, రూ.4,000 కోట్ల విలువైన వెండి కలిపి మొత్తంగా రూ.16,000 కోట్లు-గా ఉండొచ్చని ఆలిండియా జువెలర్స్ అండ్ గోల్డ్‌స్మిత్ అసోసియేషన్ అధ్యక్షుడు పంకజ్ అరోరా వెల్లడించారు.

# అప్పన్న సన్నిధిలో ప్రమాద ఘటన విచారణ చేపట్టిన త్రిసభ్య కమిటీ

విశాఖపట్నం: విశాఖ జిల్లా సింహాచలంలోని సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో జరిగిన ప్రమాద ఘటనపై ఏపీ ప్రభుత్వం నియమించిన త్రిసభ్య విచారణ కమిటీ గురువారం ఇక్కడి ప్రమాద పరిస్థితులపై ఆరా తీసింది. మున్సిపల్ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ అధ్యక్షతన, ఈగల్ విభాగాధిపతి ఐజీ ఆకే రవికృష్ణ, జలవనరులశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ ఎం.వెంకటేశ్వర రావు సభ్యులుగా కమిషన్‌ను నియమించారు. గురువారం ప్రమాద ఘటనను మరోసారి పరిశీలించిన కమిటీ బృందం.. రీటైనింగ్ వాల్ కూలిపోవడంతో ప్రమాదం జరిగిందని తేల్చింది. క్వాలిటీ నిర్మాణం కాకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్టు- కనిపించిందని పేర్కొంది. ఉత్సవాల కోసం నిర్మాణాన్ని తాత్కాలిక పూర్తి చేశారన్నారు. గోడ నిర్మాణాన్ని ఈ నెల 16వ తేదీన ప్రారంభించి.. 26 వరకు చేపట్టినట్లు తెలిపారు. కాంట్రాక్టర్లు, ఇంజనీర్లతో పాటూ దేవాదాయ అధికారులను విచారించినట్లు- మున్సిపల్ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ తెలిపారు. అలాగే జిల్లా అధికారులతో కూడ మాట్లాడినట్లు చెప్పారు. పూర్తి వాస్తవాలను ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు- తెలిపారు. అయితే టెంపుల్ మాస్టర్ ప్లాన్ నిబంధనలకు అనుకూలంగా జరిగిందా లేదా అనేది నిర్ధారిస్తామని చెప్పారు. వైఫల్యాలు, లోపాలపై నెల రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పిస్తామన్నారు. కాంట్రాక్టర్‌తో పాటు- అనుమతి ఇచ్చిన అధికారులు ఎవరు...? ఇందులో వాళ్ల ప్రమేయం ఏ మేరకు ఉందనే అంశాలపై సమగ్ర విచారణ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. చందనోత్సవంలో జరిగిన ప్రమాద ఘటనలో మొత్తం ఏడుగురు భక్తులు మృతి చెందిన విషయం తెలిసిందే.

# అమరావతి పునరుజ్జీవం మన అదృష్టం గన్నవరం నేతలతో మంత్రి అనిత సమీక్ష

విజయవాడ: అమరావతికి మళ్లీ పునరుజ్జీవం జరగడం మన అదృష్టమని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో 2019 నుంచి 2024 వరకు అమరావతిని నాశనం చేశారని మండిపడ్డారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదగా ప్రారంభమైన అమరావతిని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ధ్వజమెత్తారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి గురించే పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇప్పుడు మళ్లీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎంగా నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ఏపీ రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణం జరగడం ఇది చాలా శు భ సూచకమని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమరావతి పర్యటన సందర్భంగా గన్నవరం నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడారు. అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి వస్తున్నారని తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్ర రాష్ట్రంలో గన్నవరానికి ఒక ప్రత్యేక చరిత్ర ఉందని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలో నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఎన్ని కేసులు పెట్టిన మళ్లీ తెలుగు దేశం పార్టీకే అధికారాన్ని పట్టం కట్టారని గుర్తుచేశారు.

## ప్రధాని సమక్షంలో అమరావతి పునర్నిర్మాణ పనులు

## మాజీ సిఎం జగన్‌కు ఆహ్వానం పలికిన ప్రభుత్వం



అమరావతి:ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునరుజ్జీవన పనులకు ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కూటమి ప్రభుత్వ ఆహ్వానం పంపించింది. అమరావతి రీ లాంచ్ పనుల ప్రారంభోత్సవం కోసం మే2వ తేదీన ముహూర్తం నిర్ణయించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అమరావతి పనులను కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతోంది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతులమీదుగా ఈ పనులను ప్రారంభించాలని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగానే మే 2వ తేదీన జరుగనున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ సభకు హాజరు కావాలని జగన్మోహన్ రెడ్డికి కూటమి ప్రభుత్వం ఆహ్వానపత్రికను పంపించింది. తాడేపల్లిలోని జగన్ నివాసానికి వెళ్లి ప్రొటోకాల్ అధికారులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ని(బుధవారం) సాయంత్రం జగన్ ఇంటి దగ్గర లేకపోవడంతో ఆయన పీఏ కే. నాగేశ్వరరెడ్డికి ఆహ్వాన పత్రికను ప్రోటోకాల్ అధికారులు అందించారు. గతంలో కూడా అమరావతి ప్రారంభోత్సవానికి చంద్రబాబు ప్రభుత్వం ఆహ్వానం పంపించిన జగన్ మాత్రం రాలేదు. అయితే రేపటి కార్యక్రమానికి జగన్ వస్తారా రారా అనే విషయం ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకుంది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూడు రాజధానులను ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా ప్రభుత్వం అమరావతి రాజధాని పనులను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ మేరకు చర్యలు చేపట్టింది. రాజధాని అమరావతిలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ మే 2వ తేదీన పర్యటించనున్నారు. అమరావతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. మోదీ పర్యటన సందర్భంగా ఏపీ ప్రభత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. ఈ ఏర్పాట్లను దగ్గరుండి మంత్రి నారాయణ పర్యవేక్షిస్తున్నారు. ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు మంత్రి నారాయణ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే ప్రధాని సభకు సంబంధించిన ఏర్పాట్లు అన్ని పూర్తి అయినట్లు తెలుస్తోంది.

## జిఎస్టీ వసూళ్లలో రికార్డు గతేడాదిని మించి వసూళ్లు




న్యూఢిల్లీ: జీఎస్టీ వసూళ్లు ఏప్రిల్ నెలలో రికార్డు సృష్టించాయి. గడిచిన నెలలో ప్రభుత్వానికి జీఎస్టీ వసూళ్లు రికార్డ్ స్థాయిలో వచ్చాయి. మే 1న విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఏప్రిల్ నెలలో జీఎస్టీ రూపంలో రూ.2.37 లక్షల కోట్లు వసూలయ్యాయి. అంతకుముందు నెలలో అంటే మార్చిలో రూ.1.96 లక్షల కోట్లు జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి. గతేడాది ఏప్రిల్ నెలలో ప్రభుత్వం రూ.2.1 లక్షల కోట్లు- జీఎస్టీ కింద వసూలు చేసింది. వార్షిక వసూళ్ల స్పీడు 12.6 శాతంగా ఉండటం అంటే, 17 నెలల్లో ఇదే గరిష్టం. ఆర్థిక వ్యవస్థకు వినియోగం కూడా తోడవడంతో త్రైమాసిక వసూళ్లు 2025 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో రూ .5.75 లక్షల కోట్లకు చేరుకున్నాయి. దేశీయ లావాదేవీల నుంచి జీఎస్టీ ఆదాయం 10.7 శాతం పెరిగి రూ.1.9 లక్షల కోట్లకు చేరుకోగా, దిగుమతి చేసుకున్న వస్తువుల ఆదాయం 20.8 శాతం పెరిగి రూ.46,913 కోట్లకు చేరింది.

# కూటమి పాలనలో విచ్చలవిడిగా స్కాములు



అమరావతిన్యూఢిల్లీ: వైసిపి ప్రభుత్వ హయాంలో కార్యకర్తలకు అనుకున్న మేరన్యాయం చేయలేకపోయామని, జగన్ 2.0లో అందరికీ పెద్దపీట వేస్తామని మాజీ సిఎం, వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులతో గురువారం తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో విచ్చలవిడిగా స్కాములు జరుగుతున్నాయని తెలిపారు. ఇసుక, మట్టి, మద్యం ప్రతిదీ మాఫియా నడుస్తోందని విమర్శించారు. ఊరిలో ఎక్కడ చూసినా బెల్టు షాపులే దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దోపిడీ చేస్తున్నారని వివరించారు. రాష్ట్రమంతా దోచుకో, పంచుకో తినుకో అనే పద్ధతి నడుస్తోందని, అడ్డగోలుగా భూ దోపిడీ సాగుతోందని పేర్కొన్నారు. రూపాయికి ఇడ్లీ రాకపోయినా ఎకరం భూమి మాత్రం ఇస్తున్నారని విమర్శించారు. ఊరుపేరులేని కంపెనీలకు భూములు దారధత్తం చేస్తున్నారని, మొబిలైజేషన్ అడ్వాన్సులు పేరిట దోచుకుంటు-న్నారని వివరించారు. చంద్రబాబుకు ప్రజలు సరైన సమయంలో బుద్ధి చెబుతారని విమర్శించారు. ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు చూపించిన తెగువ అమోఘమని, నిబద్ధతతో నిలబడ్డారని పేర్కొన్నారు. విశ్వసనీయ రాజకీయాలు అంటే వైసిపి ప్రజాప్రతినిధులను చూసి చంద్రబాబు నేర్చుకోవాలన్నారు. రాష్ట్రం రాక్షస పాలనలో ఉందని, దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని వివరించారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఓడినా ప్రజల గుండెల్లో ఉన్నామని తెలిపారు. వైసిసి కార్యకర్తలు ప్రజల వద్దకు కాలర్ ఎగరేసుకుని వెళ్లగలరని, టిడిపి శ్రేణులు వెళ్లే పరిస్థితి లేదని పేర్కొన్నారు. జగన్ హయాంలో ప్రతి ఇంట్లోకి నాలుగు వేళ్లు వెళ్లేవని, చంద్రబాబు వారి కంచాన్ని లాగేసుకున్నారని వివరించారు. కార్యకర్తలు పడుతున్న కష్టాలను చూశానని, వారివద్దకే జగన్ పాలన ఉంటు-ందని పేర్కొన్నారు.

# బడ్జెట్ పద్మనాభంలా లెక్కలేసుకుంటున్నా




హైదరాబాద్:ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు- చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు- రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని పదేళ్లు నిర్వీర్యం చేశారు .. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా వాళ్ళు.. లక్ష రెండు వేల కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లకు ఇచ్చాడు.. కానీ కట్టిన ముడేళ్లకే కూలి పోయింది అని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికి లక్ష రెండు వేల కోట్లు- అప్పు తెచ్చిన.. వడ్డీలు కట్టడానికే సరిపోతుంది.. ఏ పథకం అయినా ఆగిందా?.. అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. ఇక, ఖజానా అంతా లూటీ చేసినా ఏ పథకం ఆగలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేద ప్రజల ఇండ్లో సన్న బియ్యం ఇస్తున్నాం.. గుజరాత్ లో కూడా ఏడాదిలో 58 వేల ఉద్యోగాలు ఇచ్చారా?.. నేను ఇచ్చిన.. మనం దివాలా తీశాం.. కేసీఆర్ కుటు-ంబం మాత్రం కోట్లు- వెనకేసుకున్నారు అని ఆరోపించారు. గతంలో మీ ఫోన్ లు స్వేచ్ఛగా మాట్లాడుకున్నారా..

ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడుకుంటు-న్నారు.. స్వేచ్ఛ, సంక్షేమం ఇచ్చినం మేమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆర్టీసీ కార్మికులు పంథానికి పోకండని సూచించారు. మిమ్మల్ని ఆదుకుంటాం.. మీ సమస్యలు మంత్రితో మాట్లాడండి.. లేదంటే నా దగ్గర ఉన్న ఖజానా మీకు ఇస్తా.. మీరే చూసి చెప్పండి అన్నారు. బడ్జెట్ పద్మనాభం లాగా తయారైంది నా పరిస్థితి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.



## బలగాల ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తారా

న్యూఢిల్లీ: వ్యాజ్యాలతో మన భద్రతా బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది చాలా క్లిష్ట సమయం. ఉగ్రవాదంపై పోరులో ప్రతి పౌరుడు చేతులు కలపాలి. ఇలాంటి పిటిషన్లు దాఖలు చేసేటప్పుడు కాస్త బాధ్యతతో వ్యవహరించండి. అందులో సున్నితత్వాన్ని అర్థం చేసుకోండి. ఇలాంటి చర్యలతో మన బలగాల ఆత్మస్థయిసైర్యాన్ని దెబ్బతీయాలను కుంటున్నారా? మీక్కూడా దేశంపై బాధ్యత ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దని ధర్మాసనం సూచించింది.
జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల ముష్కరులు జరిపిన పాశవిక దాడితో యావత్ దేశం ఉలిక్కి పడింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సమైక్యంగా పోరాడాలని దేశమంతా ఒక్కటైంది. ఈ నేపథ్యంలో పహల్గాం దాడి పై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి వ్యాజ్యాలతో మన భద్రతా బలగాల స్తైర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా అని కోర్టు పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి అంశాలను న్యాయ పరిధిలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించొద్దని, ఉగ్రవాద ఘటనల విచారణకు జడ్జీలు నిపుణులు కారని ధర్మాసనం వెల్లడించింది. అయితే, ఇతర రాష్ట్రాల్లో కశ్మీరీ విద్యార్థుల భద్రత కోసమే తాను ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేసినట్లు- పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. విద్యార్థుల కోసమే అయితే హైకోర్టులకు వెళ్లొచ్చని తెలిపింది. కోర్టు సూచనలతో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు.
ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంకు దగ్గర్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన వారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో ఓ కశ్మీరీ సహా 26 మంది ప్రాణలు కోల్పోయారు. ఈ దాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి గట్టిగా బదులిస్తామని భారత్ స్పష్టంగా చెప్పింది.

## ఉగ్రవాదులను వెంటాడి వేటాడి పట్టుకుంటాం

**కేంద్రమంత్రి అమిత్ షా హెచ్చరిక**

న్యూఢిల్లీ: ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టుకొని శిక్షిస్తామని వేటాడి వెంటాడి పట్టుకుంటామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. ఉగ్రదాడిపై తొలిసారి షా స్పందించారు. కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు గట్టి సమాధానం ఇస్తున్నామని అన్నారు. ఉగ్రవాదులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో చోటుచేసుకున్న ఉగ్రదాడిపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తొలిసారి స్పందించారు. ఉగ్రవాదులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఉగ్రవాదాన్ని అంతం చేస్తామని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేంత వరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పడం ఖాయం. ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టు-కొని శిక్షిస్తాం. కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు గట్టి సమాధానం ఇస్తున్నాం. దాడి చేసి విజయం సాధించామని అనుకుంటే అది పొరపాటే. ఇది మోదీ సర్కార్. మోదీ సర్కార్ ఎవరినీ వదిలి పెట్టదు. వెంటాడి వెంటాడి అంతం చేస్తుంది. పహల్గామ్‌లో అమాయకుల చావులకు కారణమైన ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించుకోవాల్సిందేనని అన్నారు.

## ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

మహబూబ్‌నగర్: ఎస్ఎల్బీసీ టన్నెల్ సంఘటన దురదృష్టకరం అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బాధ్యతగా ఆ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం.. దొరకని ఆరు మృతదేహాలు బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వపరంగా ఒక్కో కుటుంబానికి 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాం.. జియో లాజికల్ సర్వే సూచన మేరకే రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేశాం.. ఆరు మృతదేహాల ఘటన స్థలంలో క్రిటికల్ కండిషన్ ఉంది, రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకు ముప్పు పొంచి ఉండటంతో పనులు ఆపేశామని అన్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనుల పూర్తి కోసం హై లెవెల్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేశామన్నారు. 2026 మార్చి 31వ తేదీ వరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ హామీ ఇచ్చారు. అయితే, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వేగవంతానికి చర్యలు చేపట్టి 2027 మార్చి నాటికి ఉదండాపూర్ వరకు నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూ సేకరణకు సత్వర చర్యలకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నాం.. పాలమూరు జిల్లా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. టీఆర్ఎస్ హయాంలో కృష్ణా నది జలాల కేటాయింపులో పాలమూరు, నల్లగొండకు తీరని అన్యాయం జరిగింది అన్నారు. 819 టీ-ఎంసీల కృష్ణ జలాలను ఆంధ్రకు కేటాయిస్తుంటే.. కేసీఆర్ సర్కార్ చోద్యం చూసిందన్నారు. 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు వాటా దక్కింది.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం లక్ష కోట్ల ప్రజాధనం గోదావరి పాలు చేశారు.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు మరో రెండు ఏళ్లలో పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# కష్టపడితేనే పనివిలువ తెలుస్తుంది

అమరావతి: ఉపాధి హామీ పథకం దేశానికి, రాష్ట్రానికి ఒక వరమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తమ ప్రభుత్వంలో శ్రామికులకు గుర్తింపు, గౌరవం ఉంటుందని అన్నారు. జగన్ ప్రభుత్వంలో పేదలు, శ్రామికుల కష్టాన్ని దోచుకుని దాచుకున్నారని ఆరోపించారు. మేడే సందర్భంగా గురువారం మంగళగిరిలో ఉపాధి శ్రామికులతో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ జిల్లాల నుంచి ఉపాధి శ్రామికులు హాజరయ్యారు. వంద రోజులు ఉపాధి పనులు పూర్తి చేసిన వారిలో వివిధ జిల్లాల నుంచి పది మంది అధికారులను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఉపాధి శ్రామికులతో ఆత్మీయ సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కష్టపడడం నేర్చుకోవాలని, వ్యవసాయంలో యువత శిక్షణ పొందాలని అన్నారు. అలాగే ఉపాధిని వ్యవసాయానికి జోడించాల్సి ఉందన్నారు. ఉపాధి శ్రామికులు మాటలు వింటే ఆనందం కలిగించిందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధి పనుల ద్వారా పేదలకు ఆసరా కలుగుతుందని చెప్పారు. మొగల్తూరులో తమకు ఉన్న రెండు ఎకరాల పొలం అమ్మేసుకున్నామని గుర్తుచేశారు. తర్వాత ఎనిమిది ఎకరాలుకొని .. తాను వ్యవసాయం చేస్తున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. శ్రమ , కష్టం విలువ తనకు తెలుసునని పవన్ కల్యాణ్ అన్నారు. ఉపాధి కూలీ పదం తొలగించి ఉపాధి శ్రామికులంగానే పిలుస్తామని చెప్పారు. ప్రభుత్వం, అధికారులు, మీడియా కూడా ఈ శ్రామికులు పదం వాడాలని విజ్ఞప్తి చేశారు. ఇరవై ఏళ్ల వయసులో ఏం చేయాలో తనకు తెలిసేది కాదన్నారు. ఆ తర్వాత తనవంతుగా శ్రమ ఆయుధంగా ముందుకు సాగానని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందని తెలిపారు. శ్రామికులకు ఎంత మంచి చేయగలమో ఆలోచన చేస్తున్నామని అన్నారు. తమ మీద నమ్మకంతో ప్రజలు అధికారం అప్పగించారని తెలిపారు. మూగ జీవాల రోదన కూడా ఉండకూడదనేది తమ ఉద్దేశమని చెప్పారు. గజేంద్ర మోక్షం తరహాలో పంచాయతీ రాజ్ అధికారులు, సిబ్బంది మూగ జీవాల గొంతు తడుపుతున్నారని అన్నారు. తాము అదేశాలు ఇచ్చినా క్షేత్ర స్థాయిలో వారు పని చేస్తున్నందుకు అభినందిస్తున్నానని తెలిపారు. ఏపీని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత జగన్ ప్రభుత్వానిదని ఆరోపించారు. మద్యం నిషేధిస్తామన్న వారు మద్యాన్ని ఏరులై పారించారని విమర్శించారు. పేదలు, శ్రామికులు కష్టాన్ని వైసీపీ ప్రభుత్వం దోచుకుని దాచుకుందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో వ్యవస్థలను గాడిలో పెట్టి పాలన సాగిస్తున్నామని పవన్ కల్యాణ్ చెప్పారు. పల్లెల అభివృద్ధి దేశాభివృద్ధికి పట్టు-గొమ్మలని ఉద్ఘాటించారు. అందుకే పల్లె పండుగ పేరుతో రూ.377.37 కోట్లతో గోకులాలను పూర్తి చేశామని తెలిపారు. ప్రతి రైతుకు అదనపు ఆదాయం కూడా లభిస్తుందన్నారు. 13,500 పశువుల తొట్టేల కోసం రూ. 60 కోట్లు- ఖర్చు పెట్టామంటే అది శ్రామికుల కష్టం వల్లేనని చెప్పారు. నాలుగు వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు వేశామని అన్నారు. మరో నాలుగు వేల కిలోమీటర్ల రోడ్లకు శ్రీకారం చుట్టామని చెప్పారు. డోలీ వెళ్లే ప్రాంతాల్లో రోడ్లు వేసి అంబులెన్స్‌లు వెళ్లేలా చేశామని అన్నారు. సీఎం చంద్రబాబు విజన్‌తో మోదీ సహకారంతో ముందుకు సాగుతున్నామన్నారు. మొగల్తూరులో ప్రధాని జీవన్ జ్యోతి గురించి తెలియదని పవన్ కల్యాణ్ అన్నారు. ఒక్కరోజే వారందరికీ వర్తించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎండ తీవ్రత వల్ల చాలా మంది ఇబ్బందులు పడతారని అన్నారు. కార్మికులకు 11 గంటల్లోపు పనులు పూర్తి చేసేలా చూడాలని అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. పనులు పెండింగ్‌లో ఉంటే సాయంత్రం నాలుగు గంటల తర్వాత పనులు పూర్తి చేయాలని చెప్పారు. ప్రతి చోట నీడనిచ్చేలా చిన్న పాకలు ఏర్పాటు చేయాలని సూచించారు. అక్కడ ఉన్న పరిస్థితులు బట్టి నీడ పట్టు-న ఉండేలా పని ప్రాంతాల్లో చూసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు కూడా అందుబాటు-లో ఉండేలా చూడాలని సూచించారు. జాతీయ ఉపాధి హామీ పథకం వేతనాలను సీఎం చంద్రబాబు పెంచారని గుర్తుచేశారు. శ్రామికులు ప్రమాద భీమా కోసం బ్యాంక్‌తో ఒప్పందం చేసుకున్నామని అన్నారు. ప్రధాని మోదీ నిర్దేశకత్వర, చంద్రబాబు నాయకత్వంలో ఉపాధి హామీ శ్రామికులు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ పనులు త్వరలో పూర్తి చేస్తాం. మనిషికి విల్ పవర్ ఉండాలి. దారిద్యం÷-ర పేరుతో ఎప్పుడూ పనులు ఆగకూడదు. పనిచేసే వాళ్లు ముందు ఉంటే దేశం త్వరగా అభివృద్ధి చెందుతుంది. నేను అయినా పని చేయడంలో ఎప్పుడూ ముందుంటా. పనిచేసే వారికి ముందు గౌరవం ఇవ్వాలి. మనకి కొన్ని జిల్లాల్లో చాలా దుర్భిక్షం ఉంది.

# గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎదిగిన నేత

**మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**ఇప్పుడు కడప జిల్లా కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్**

**మానవత్వానికి మరో పేరు సూర్యనారాయణ రెడ్డి**

**అందరికీ కావలసిన నేత మంచూరి**

**కింగ్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి**

**మంచూరి గురించి సీనియర్ జర్నలిస్ట్ కే పి ఎం భాస్కర్ ప్రత్యేక కథనం**

బద్వేలు ప్రతినిధి మే 1 యువతరం న్యూస్



సాధారణ రైతు కుటుంబంలో జన్మించినప్పటికీ సామాజిక సేవ రాజకీయాల పట్ల ఆసక్తి ఉన్నటువంటి నేతలకు తప్పనిసరిగా పార్టీ అధినేతల గుర్తింపు ఉంటుందని తద్వారా సముచిత పదవులు దక్కుతాయని ఎన్నో సందర్భాలలో రాజకీయ రంగంలో నిరూపితమైంది బద్వేలు నియోజకవర్గం మండలంలోని వేములూరు గ్రామానికి చెందిన సూర్యనారాయణ రెడ్డి సామాజికంగా ఆర్థికంగా అంచెలంచలు ఎదుగుతూ కూటమి ప్రభుత్వ ఆశీర్వాదంతో ప్రధానంగా పార్టీ అధినేత చంద్రబాబునాయుడు నియోజవర్గ ఇంచార్జ్ విజయమ్మ సమన్వయకర్త రితేష్ రెడ్డి ల సహాయ సహకారాలతో జిల్లాస్థాయి నామినేటెడ్ పదవిని కైవసం చేసుకొని తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు.రైల్వే క్లాస్ 1 కాంట్రాక్టర్ గా పలు రాష్ట్రాలలో పనులు చేస్తూ నియోజకవర్గానికి చెందిన ఎంతోమందికి ఉపాధి అవకాశాలను కల్పించారు. సమకాలికంగా తన సొంతం మండలమైన అట్లూరు పరిసర గ్రామాలలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న మంచూరు సూర్యనారాయణరెడ్డి బద్వేలు పట్టణంలో తనకున్న బంధువర్గం ద్వారా మంచి పట్టును నిలుపుకున్నారు వృత్తి రీత్యా కాంట్రాక్టర్ అయినప్పటికీ సామాజిక సేవలో స్థానిక నాయకులకు ఎవ్వరికీ తీసుకోకుండా తన సొంత డబ్బు వెచ్చించి పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించిన సూర్యనారాయణరెడ్డి కి రాజకీయపరంగా సముచిత స్థానం దక్కాలని నియోజకవర్గంలోని ఏడు మండలాల ప్రజలు కోరుకున్నారు అనడంలో అతిశయోక్తి లేదు. ప్రధానంగా కరోనా సమయంలో ఆయన అందించిన సేవలను స్థానికులు మరచిపోలేరు దివంగత మంత్రి బిజి వేముల వీరారెడ్డికి అనుచరుడిగా ఉంటూ వీరారెడ్డి కుమార్తె విజయమ్మకు ఆమె కుమారుడు రితీష్ రెడ్డికి సహచరుడిగా మారారు విద్య అభివృద్ధి కోసం పలు పాఠశాలలకు విరాళాలు అందివ్వడం బలహీన వర్గాల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించడం సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వివాహాల సందర్భంగా ఆర్థిక సహకారాన్ని అందించడం స్థానికంగా అనారోగ్య పరిస్థితులు తలెత్తినప్పుడు వైద్య ఖర్చులకు ఆ వంతు సహకారాన్ని అందించి స్థానికుల మన్ననలను పొందారు. ఆర్థికంగా తాను ఎంత ఎత్తుకు ఎదిగిన సొంత నియోజకవర్గాన్ని గుర్తుంచుకొని వారి కష్టాలలో ఉన్నానని సేవలు అందించిన సూర్యనారాయణరెడ్డి కి ప్రస్తుతం లభించిన పిసిసి బ్యాంక్ జిల్లా చైర్మన్ పదవి ఆయన సేవలకు మంచి గుర్తింపు లభించినట్లు అయింది. సాధారణ మధ్యతరగతి కుటుంబాల నుండి రాజకీయరంగంలో తమకంటూ గుర్తింపు తెచ్చుకున్న జిల్లా నాయకులలో సూర్యనారాయణరెడ్డి కూడా ఒకరు ప్రజల ప్రతిపాదనతో స్థానిక పార్టీ పెద్దల ప్రోత్సాహంతో అధిష్టానం వద్ద గుర్తింపు పొంది జిల్లాస్థాయి నామినేటెడ్ పదవిని కైవసం చేసుకోవడం అభినందించదగ్గ విషయం అట్లూరు మండలానికే కాకుండా నియోజకవర్గంలోని పలు మండలాల ప్రజలతో సంబంధ బాంధవ్యాలు కలిగి రాజకీయంగా తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ సూర్యనారాయణరెడ్డిని సీనియర్ జర్నలిస్ట్ కెపిఎం భాస్కర్ సంప్రదించగా సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు జిల్లా సహకార చైర్మన్ గా పదవి లభించడం ప్రజా ఆశీర్వాదంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు.ప్రధానంగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నియోజవర్గ ఇన్చార్జి విజయమ్మ సమన్వయకర్త రితీష్ రెడ్డిల సహకారంతోపాటు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.గత మూడు దశాబ్దాలుగా తనకు వారు అందించిన ప్రోత్సాహం మరువరానిదని తెలిపారు జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ గా రైతులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన తనకు లభించిన పదవిని సద్వినియోగం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని సూర్యనారాయణ రెడ్డి తెలిపారు

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎంత మంచి ప్రభుత్వమో మీరే అర్థం చేసుకోవాలి...

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు ఆళ్లగడ్డ పట్టణంలోని బొరుగుల బట్టి వీధిలో %NTR% భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది...ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు మాట్లాడుతూ ఇచ్చిన మాట తప్పకుండా ఒకటవ తారీఖునే 4000 పింఛన్ను ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది టిడిపి ప్రభుత్వమేనని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు...గత ప్రభుత్వంలో రైతులు కావచ్చు ఉద్యోగస్తులు కావచ్చు నిరుద్యోగులు కావచ్చు ప్రతి ఒక్కరూ చాలా ఇబ్బందులకు గురయ్యారు గత ప్రభుత్వం లాగా కాకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ప్రతి ఒక్కరికి సేవలందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు.. వైసిపి పాలనలో రాజధాని ఎక్కడ అంటే చెప్పలేని విధంగా ఉండేది ఇప్పుడు అలా కాదు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేంద్రం మద్దతు ఇవ్వడం జరుగుతుంది రేపు రెండో తారీకు మోడీ గారు అమరావతికి రానున్నారు అమరావతిని డెవలప్మెంట్ చేస్తామని కేంద్రమే వస్తుందంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎంత మంచి ప్రభుత్వమో మీరే అర్థం చేసుకోవాలి...నిన్న మీడియాతో జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడడం చూశాను గోడ పడిపోతే అధికారులను కలెక్టర్లను ఇంకా సంబంధిత అధికారులను అడగాలి కానీ చంద్రబాబు నాయుడు గారు ఏదో తప్పు చేశారంటూ మాట్లాడం ఏంటి అంటూ అడిగిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...విశాఖలో గ్యాస్ పేలి చనిపోయిన బాధిత కుటుంబాలకు కోటి రూపాయలు ఇచ్చానని జగన్మోహన్ రెడ్డి అంటున్నారు. కనీసం ఆరోజు వారిని పట్టించుకునే నాధుడే లేకపోతే టిడిపి వాళ్ళు వెళ్తున్నారని తెలుసుకొని పోలీస్ డిపార్ట్మెంట్ తో వాళ్లను ఆపివేషణ వైనం మీకు గుర్తులేదా...

## మేడే అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు:- నాయక్ మహమ్మద్ వసీం ఎంపీపీ

ఉదయం న్యూస్ శిరివెళ్ల




శిరివెళ్ల, : ప్రతి సంవత్సరం మే 1న ప్రపంచం ఎంతో గౌరవంగా జరుపుకుంటున్న ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా కార్మికులకు కర్షకులకు శ్రమజీవులకు ప్రతి ఒక్కరికి శిరివెళ్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886లో అమెరికాలోని చికాగో నగరంలో 12 గంటల పని దినాల నుండి తగ్గించాలని కార్మికులు 8 గంటల పని దినాన్ని డిమాండ్ చేస్తూ ఉద్యమించారు. ఇది హే మార్కెట్ ఉద్యమంగా నాడు ప్రసిద్ధి పొందినదన్నారు.కార్మిక హక్కులు, శ్రమ గౌరవం, న్యాయమైన వేతనాలు మరియు సురక్షిత పని పరిస్థితుల కోసం పోరాటానికి గుర్తుగా నేడు మేడే జరుపుకోవడం జరుగుతున్నదని అన్నారుప్రపంచవ్యాప్తంగా: చాలా దేశాల్లో ఈ రోజు అధికారిక సెలవుదినంగా ఉంటుందని..ర్యాలీలు, సమావేశాలు, కవాతులు నిర్వహిస్తారన్నారు.భారతదేశంలో:మొదటిసారి మేడే 1923లో చెన్నైలో జరుపుకున్నారని..దీనికి కార్మిక సంఘాలు ప్రాధాన్యతనిచ్చి, వారిహక్కుల కోసం ఉద్యమాలు నిర్వహించాయన్నారు.మేడే అంటే కేవలం సెలవుదినం కాదు %-% అది శ్రమకు న్యాయం, గౌరవం కోసం నిన్నటి పోరాటానికి నేటి నివాళి అని శిరివెళ్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం గారు బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు

# "మేడే" స్ఫూర్తితో ఊరి బడి కోసం ఉద్యమిస్తాం.

## యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్ హెచ్చరిక.

బద్వేలు ఉదయం ప్రతినిధి



ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం, ఊరి బడిని కాపాడుకునేందుకు "మే డే" స్ఫూర్తితో ఉద్యమిస్తామని యుటిఎఫ్ కడప జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్ పాలకవర్గాలను హెచ్చరించారు.గురువారం ఉదయం 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బద్వేలు లోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద యుటిఎఫ్ పతాకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యుటిఎఫ్ బద్వేల్ మండల అధ్యక్షుడు ఎస్.దేవానందం యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ పాలకవర్గాలు ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి క్రమక్రమంగా తప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. అందులో భాగంగానే సంస్కరణల పేరుతో విద్యారంగాన్ని గందరగోళ పరుస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక మునుపు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడతామని, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి 9 మాసాలు గడుస్తున్నా ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు కృషి చేయకపోగా, ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం 117 జీవోను ప్రవేశపెట్టి విద్యారంగాన్ని అస్తవ్యస్తంగా తయారు చేసిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవో 117 ను రద్దు చేస్తామన్న కూటమి ప్రభుత్వ పెద్దలు, ఇచ్చిన మాటకు కట్టుబడి బేషరతుగా 117 జీవోను రద్దు చేయడంలో విఫలం చెందారన్నారు. కూటమి ప్రభుత్వం మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాటు పేరుతో, ప్రాథమిక పాఠశాలలను విలీనం చేస్తూ ప్రాథమిక పాఠశాలల మూసివేతకు ప్రయత్నిస్తున్నదన్నారు. ఒకవైపు విద్యార్థుల తల్లిదండ్రుల ఆమోదం లేకుండా ఒక్క పాఠశాలను కూడా, విలీనం చేయమని, మూసివేయమని ప్రకటిస్తూనే మరో ప్రక్క పాఠశాల యాజమాన్య కమిటీల ఆమోదాన్ని ఉపాధ్యాయుల ద్వారానే బలవంతంగా తీసుకున్నారని ఆరోపించారు. పాలకుల వైఖరి చూస్తే ఊరి బడికి ఉరిని సిద్ధం చేసినట్లు అర్థమవుతున్నదన్నారు. ఊరి బడి లేకపోతే పేద, బడుగు, బలహీన వర్గాల వారికి విద్య దూరమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు విద్యను దూరం చేసే సంస్కరణలను అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. కూటమి ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించకపోతే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాలకుల వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీని అమలు చేసిన పాపాన పోలేదన్నారు. 12వ పీఆర్సీ చైర్మన్ ను నియమించి, మధ్యంతర భృతిని ప్రకటించాల్సి ఉన్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డిఏలు చెల్లింపులకు నోచుకోలేదని, గత పిఆర్సీ, బకాయిలతో పాటు, డిఎ, సరెండర్ లీవ్ లతో కలిసి 25వేల కోట్ల బకాయిలను ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సి ఉందన్నారు. బకాయిల చెల్లింపులకు రోడ్ మ్యాప్ ను ప్రకటించి, చెల్లింపులకు చర్యలను చేపట్టాలన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కూటమి

# కార్మికులను కడుపులో పెట్టుకొని కాపాడింది నిరంజన్ రెడ్డి .

## కార్మికుల సంక్షేమమే పరమావధిగా కె.సి.ఆర్ పాలన.

ఉదయం న్యూస్ వనపర్తి.



గట్టు యాదవ్,వాకిటి.శ్రీధర్,రమేష్ గౌడ్. కార్మికుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యములో స్థానిక రాజీవ్ చౌరస్తా మేడే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పట్టణములో బి.ఆర్.యస్ కార్మిక విభాగాలు అయిన హమాలీ,ఆటో,తోపుడు బండ్ల,చాట కూలి, దడవాయి మత్సకార్మిక,నాయిబ్రహ్మణ, ఆర్.టి.సి కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేశాయి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ పి.రమేష్ గౌడ్,నందిమల్ల.అశోక్,గంధం.పరంజ్యోతి,ఉంగ్లం. తిరుమల్ తదితరులు మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీ, నిరంజన్ రెడ్డి .రావుల చంద్రశేఖర్ రెడ్డి అనుక్షణం కార్మిక సంక్షేమం కోసం తపించేవారని వారికి కమ్యూనిటీ హాల్స్,వ్యక్తిగత అవసరాలు తీర్చారని అందుకే అధికారం లేకపోయినా కార్మికులు అండగా నిలిచారని అన్నారు. రాబోవు కాలములో మళ్ళీ కె.సి.ఆర్ నిరంజన్ రెడ్డి అధికారంలోకి రావడం ఖాయమని కార్మికుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు పరుస్తామని హామీ ఇచ్చారు. అన్ని కార్మిక సంఘాల అధ్యక్ష,కార్యదర్శులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జాత్ర నాయక్, బండారు.కృష్ణ,డ్యానియల్, ఇమ్రాన్,సూర్యవంశం.గిరి, జోహెబ్ హుస్సేన్,సయ్యద్. జెమీల్ ,నందిమల్ల. రమేష్,సునీల్ వాల్మీకి,ఎ. కే.పాషా, హారిఫ్, జె.శ్రీనివాసులు,పెద్ద ముక్కల.రవి, నీలస్వామి,కార్మిక సంఘాల నాయకులు రాములు,చంద్రయ్య,బోలెమోని.కృష్ణయ్య,అశ్విని కుమార్,తాత రాములు,యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరిలో ఘనంగా మేడే వేడుకలు

### అంతిమ విజయం శ్రామిక వర్గానిదే - ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సయ్యద్ యాసిన్

ఉదయం, కనిగిరి - ప్రతినిధి



ప్రపంచ వ్యాప్తంగా అంతిమ విజయం శ్రామిక వర్గానిదేనని పెట్టుబడిదారి వర్గం తన ఉనికిని కోల్పోతుందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సయ్యద్ యాసిన్ అన్నారు.

ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను కనిగిరి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి సిపిఐ కార్యాలయం వరకు కార్మికులతో భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసీన్ స్థానిక దర్శి చెంచయ్య భవనం వద్ద మేడే ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కామ్రేడ్ యాసిన్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎందరో కార్మికుల బలిదానాల ఫలితంగా నేడు కార్మిక, శ్రామిక, కర్షక వర్గాలకు 8 గంటల పని దినంగా కల్పించడం జరిగిందన్నారు. యూరప్ వంటి దేశాలలో భారీ పరిశ్రమలు అవతరించడం కార్మికుల కొరత ఏర్పడడంతో పెట్టుబడిదారీ వర్గం, శ్రామిక వర్గం, కార్మిక వర్గాలుగా ఏర్పడ్డాయి అన్నారు. పెట్టుబడిదారులు కార్మికుల్ని విచక్షణ రహితంగా బాలింతల దగ్గర నుంచి చిన్న పిల్లల వరకు వారి శ్రమను దోచుకోవడం ప్రారంభించారన్నారు. రోజుకి 16 గంటల నుంచి 20 గంటల వరకు వీరి చేత వెట్టి చాకిరీ చేయించడంతో విసుకు చెందిన కార్మిక, శ్రామిక వర్గాలు 1886 మే 1న చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం 3 లక్షలకు పైగా కార్మికులు సమ్మె చేయడం జరిగిందన్నారు. కార్మికుల ఐక్యతను వారి పోరాట పటిమను చూసిన ప్రభుత్వాలు, పెట్టుబడిదారులు పాశవిక చర్యలకు పాల్పడ్డారన్నారు. దీనితో ఎందరో కార్మికులు అసువులు బయటడం జరిగిందన్నారు. వారి ప్రాణత్యాగ ఫలితంగా నేడు కార్మికులకు 8 గంటల పని దినం కల్పించడం జరిగిందన్నారు. రక్తంతో తడిచిన చొక్కాలు ఎత్తి పట్టుకొని కార్మికులు వెలిగెత్తి ఉద్యమ పోరాటం సాగించి 8 గంటల పని దినాన్ని మనందరికీ అందించడం జరిగిందన్నారు. కార్మికుల నెత్తుటితో తడిచిన ఎర్రటి చొక్కాలే నేడు మన ఎర్రజెండాలుగా ఎగురుతున్నాయని కార్మికులు సాధించిన విజయానికి గుర్తుగా ప్రతి సంవత్సరం మే 1వ తారీఖున ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే ను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా నేడు తమ సామ్రాజ్యవాద అనుకూల విధానాలను కొనసాగిస్తున్న పెట్టుబడిదారి వర్గం అంతమైపోయే కాలం దగ్గరలో ఉందని రానున్న కాలం లో శ్రామిక రాజ్యమే వస్తుందని ఆయన అన్నారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం 44 కార్మికచట్టాలను తుంగలో తొక్కి నాలుగు కోట్లు గా మార్చడంతో కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఆయన విమర్శించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు మాట్లాడుతూ నాడు కార్మికుల చేత గాలి, వెలుతురు లేనటువంటి ఫ్యాక్టరీలలో వెట్టి చాకిరి చేయించేవారని అన్నారు. ఆగ్రహించిన కార్మికులు వారి శ్రమను దోచుకుంటున్న పెట్టుబడిదారీ వ్యవస్థ పై తిరుగబడి 1886 మే 1న చికాగో లో సమ్మె చేసి 8గంటల పని దినాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. కార్మికుల త్యాగానికి, విజయానికి గుర్తుగా 1923 మే 1వ తారీఖున చెన్నై అప్పటి మద్రాస్ నగరంలో మేడేను నిర్వహించడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం మే 1 వ తారీఖున ప్రపంచవ్యాప్తంగా మేడే ను నిర్వహించడం జరుగుతుందన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాన పనికి సమాన వేతనం అందించాలనే సుప్రీంకోర్టు తీర్పును తోసిపుచ్చి కార్మికుల చేత వెట్టి చాకిరి చేయించుకుంటుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. సంఘటిత అసంఘటిత రంగంలో ఉన్నటువంటి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ జిపి రామారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను ఉల్లంఘించి అత్యంత పాశవికంగా ప్రవర్తిస్తుందని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని కార్మిక వర్గ ప్రయోజనాలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పందిటి మోహన్, యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా సుబ్బారావు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మాచపల్లి పూర్ణచంద్ర రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి నాయకులు కామ్రేడ్ నాసర్వలి, అధ్యక్ష కార్యదర్శులు అశోక్, కోటయ్య, గంగవరపు కిరణ్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీదేవి, విజయమ్మ , దీపిక , శైలజ, స్కూల్ ఆయా వర్కర్స్ యూనియన్ నాయకులు సునీత , పుల్లమ్మ , నాగమ్మ భవన నిర్మాణ సంఘం నాయకులు కామ్రేడ్ కె .కృష్ణారెడ్డి, ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఐవి రెడ్డి, బుజ్జి , అక్బర్ వలి, యువజన సంఘం నాయకులు మీరావలి, అమృల్లా, షరీఫ్, నాయబ, మహిళా సంఘం నాయకులు అంకమ్మ, పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం

ఉదయం న్యూస్ వనపర్తి.




నందు మేడే కార్యక్రమం మాజీ టిఎన్టియు అధ్యక్షులు కొత్త గొల్ల శంకర్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ హడాక్ కమిటీ కన్వీనర్ బి రాములు మాట్లాడుతూమే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం జరుపుకుంటారు దీనిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మికులు మరియు కార్మికులందరికీ అంకితం. 8 గంటల కార్మిక సంఘం ఉద్యమం నుండి ఉద్భవించింది. భారతదేశం చైనా క్యూబా వంటి దేశాలలో దీన్ని జరుపుకుంటారు ఇది ప్రభుత్వ సెలవు దినం. 19వ శతాబ్దంలో అమెరికాలో ఒక యూనియన్ ఉద్యమంగా ఉద్భవించింది. 8 గంటలకు మించి పని చేయకూడదని డిమాండ్ చేస్తూ మార్క్సిస్ట్ ఇంటర్నేషనల్ సోషలిస్ట్ కాంగ్రెస్ ఒక తీర్మానం ఆమోదించింది అప్పటినుండి ఇది ఒక కార్యక్రమంగా మారింది.లి నాగర్ కర్నూల్ పార్లమెంట్ హడాక్ కన్వీనర్ బి రాములు మాట్లాడుతూలికార్మిక సోదరులందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు అలాగే తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులో ఎన్టీఆర్ భవన్ ఆఫీస్ నందు పంపించడం జరిగింది అట్టి కార్డులు ప్రతి ఒక్కరు తీసుకుపోగలరని కార్యాలయంలో సంప్రదించగలరని తెలిపారు కార్యక్రమంలో ఆవుల శ్రీను కాగితాల లచ్చన్న నక్క వెంకటేష్ కొత్త గొల్ల శంకర్ ఏర్పుల చిన్నయ్య ఎండి ఫారూఖ్ డి బాలరాజు గంధం కృష్ణయ్య కుమారి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు

# ఫెయిల్ అయిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి:

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్




సప్లమెంటరీ లో 100% ఉత్తీర్ణత సాధించాలిగత పది యేండ్లుగా ఫెయిల్ అయిన విద్యార్థులు డాటా సేకరించాలి అందరూ పరీక్ష రాసేలా చూడాలి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి సప్లమెంటరీలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మండల విద్యాధికారులను ఆదేశించారు.పదవ తరగతి ఫలితాలు, విద్యాశాఖలో భవిష్యత్తు కార్యాచరణ పై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మండల విద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో చదివిన 6,200 మంది విద్యార్థుల్లో 5995 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఫెయిల్ అయిన 205 మంది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వచ్చే నెలలో జరగనున్న సప్లిమెంటరీ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా శ్రద్ధ వహించాలని ఆదేశించారు.
అదేవిధంగా 2015 నుండి ఇప్పటివరకు పదో తరగతిలో సబ్జెక్టుల వారీగా ఫెయిల్ అయిన విద్యార్థుల డాటా సేకరించాలన్నారు. ఇప్పటివరకు ఉత్తీర్ణత సాధించలేని, పరీక్ష ఫీజు చెల్లించకుండా ఉండిపోయిన వారి వివరాలు సేకరించి వారందరితో పరీక్ష ఫీజు చెల్లించేలా చూడాలని అన్నారు. ఫెయిల్ అయిన సబ్జెక్టుల్లో ప్రాక్టీస్ చేయించి వారంతా రానున్న సప్లమెంటరీలో పాస్ అయ్యేలా, ఉన్నత చదువు కొనసాగించేందుకు అవకాశం వచ్చేలా చూడాలని అన్నారు.
రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతాన్ని పెంచాలని సూచించారు. ఈ ఏడాది పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 96.69 శాతం మంది ఉత్తీర్ణత సాధించిన విషయాన్ని వారికి తెలియజేయాలని అన్నారు. మండల విద్యాధికారులు అన్ని పాఠశాలలను సందర్శించి అక్కడ కావలసిన సౌకర్యాల నివేదికను సమర్పించాలని అన్నాను. విద్యార్థులు తక్కువ, ఎక్కువ ఉన్న పాఠశాలలను గుర్తించి ఫర్నిచర్ సర్దుబాటు చేయాలని సూచించారు. ప్రైవేటు భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీలు భవిత కేంద్రాలను తక్కువ విద్యార్థులు ఉండి గదులు ఖాళీగా ఉన్న పాఠశాలలోకి మార్చాలని ఆదేశించారు. వీలైనన్ని అంగన్వాడీలను ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయాలని సూచించారు. భవిత కేంద్రాల ఆధునీకీకరణ పనులను, సమ్మర్ క్యాంపులను పర్యవేక్షించాలని ఎంఈఓ లను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్ ఆంజనేయులు, డిసిడిఓ కృపారాణి, సిడిపిఓలు సబితా శ్రీమతి పాల్గొన్నారు.

# వడ్ల ధాన్యం కొనుగోలు లో జాగ్రత్త తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు

హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపు రైతుల అకౌంట్ లో ధాన్యం డబ్బులు పడేలా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలి. ధాన్యం కొనుగోలు లు ఎలాంటి అదనపు తాలు తూకం పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టవద్దు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏదైనా ఇబ్బందులు సమస్యకు సలహాలు సూచనల కోసం రైతులు టోల్ ఫ్రీ నెంబర్
1800 4250 0333 కి కాల్ చేసి పిర్యాదు చేయవచ్చని తెలిపారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, రాత్రి వేళ ఇబ్బందులు లేకుండా విద్యుత్ దీపాలు ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

# కార్మికులను కడుపులో పెట్టి చూసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం



ఉదయం న్యూస్ వనపర్తి

వనపర్తి మున్సిపల్ కార్మికులను సన్మానించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కార్మికులకు వైద్య సేవలు అందించేందుకు త్వరలోనే వనపర్తి జిల్లా కేంద్రంలో ESI ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నట్లు వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుమే డే...కార్మిక దినోత్సవ సందర్భంగా గురువారం వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మున్సిపల్ కార్మికులను శాలువల తో సన్మానించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో లక్షలాదిమందికి నిరంతరాయంగా సేవలందిస్తున్న మున్సిపల్ కార్మికుల సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారుసిబ్బంది కొరత తీర్చేందుకు కొత్త నియమకాలను చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు మున్సిపల్ చట్టం ప్రకారం కార్మికులకు అందించే ప్రతి బెనిఫిట్ ను అందేలా చూస్తామని ఎమ్మెల్యే సూచించారు అనంతరం వనపర్తి పట్టణం బసవన్నగడ్డ లో లైట్ మోటార్ వెహికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్మిక దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ఆటో యూనియన్, ట్రాక్టర్స్ యూనియన్, కార్మికులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో కమిషనర్, కార్యాలయ సిబ్బంది, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ కౌన్సిలర్లు, లైట్ మరియు హెవీ వెహికల్స్ సంఘం అధ్యక్షులు అయూబ్ ఖాన్, కార్మికులు తదితరులు పాల్గొన్నారులి

# చికాగో అమరవీరుల పోరాట స్పూర్తితో కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తాం..

ఉదయం న్యూస్ వనపర్తి .




ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు శ్రీహరి ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ..
139వ మే డే ను పురస్కరించుకొని వనపర్తి జిల్లా కేంద్రంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్. మాతా శిశు సంక్షేమ హాస్పిటల్. మెడికల్ కాలేజ్. ఇందిరా పార్క్ చౌరస్తా లలో %ూ×ఖజ% జెండాలను ఆవిష్కరించారు.. మెడికల్ కాలేజీ లో %ూ×ఖజ% జెండాను మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ కిరణ్ మయి ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులు ఎనిమిది గంటల పని చేయాలని. బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గవర్నమెంట్ హాస్పిటల్ నందు హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గంధం శ్రీను ఎగురవేశారు. మాతా శిశు సంక్షేమ హాస్పిటల్ నందు కార్మికురాలు లక్ష్మి ఎగరవేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ లు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఎనిమిది గంటల పని విధానం కోసం 1886లో చికాగో నగరంలో కార్మికులు కదం తొక్కారు.. కార్మికుల పై పోలీసులు కలుపుతూ 8 మంది కార్మికుల అమరులయ్యారని వారి రక్తతర్పణ తోనే ఎర్రజెండా పురుడు పోసుకొని కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటం చేసి 8 గంటల పని విధానాన్ని సాధించుకున్నారని తెలిపారు.. కార్మికులు పోరాటాలతోనే అనేక సమస్యలకు పరిష్కారాలను మరియు చట్టాలను సాధించుకున్నారన్నారు. పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నేడు బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను గా మార్చి కార్మికుల మెడలకు ఉరి తాళ్లు గా అమలు చేస్తుందన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా కిట్లు పంపిణీ...

తాడిపత్రి, మే 1, (ఉదయం న్యూస్):



తాడిపత్రి పట్టణంలోని స్వామి వివేకానంద స్కూల్ నందు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులకు 11 వేల రూపాయలు విలువచేసే క్రికెట్ బ్యాట్స్ మరియు బ్యాట్మెంటన్ బ్యాట్స్ లను విద్యార్థులకు గురువారం నాడు సంస్థ సభ్యులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షులు గుర్రప్ప, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, కన్వీనర్ నారా బోయిన శంకర్, గౌరవ సభ్యులు చంద్రశేఖర్, శ్రీనివాసులు, నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పై ఉక్కు పాదం.?

అదిలాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



గంజాయి ని ఆదిలాబాద్ జిల్లాలో కనుమరుగు చేస్తాం
మార్చి 10 నుండి ఇప్పటివరకు 34 కేసులు నమోదు.
12 కిలోల డ్రై గంజాయి, 181 గంజాయి మొక్కలు స్వాధీనం.56 మంది నిందితుల అరెస్ట్.జిల్లా లో ఏడిబి-ఎన్ఏబి, ద్వారా గంజాయి పై ఫోకస్
మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాల నిర్వహణ.
ఎలాంటి సమాచారం అయినా 8712659973 అందించవచ్చు.జిల్లా ప్రజలకు మాదకద్రవ్యాలు మరియు గంజాయి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్య పరిచయం జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా నందు గంజాయి ని పూర్తిగా నిర్మూలించేవరకు జిల్లా పోలీసు యంత్రాంగం తగిన చర్యలను చేపడుతుందని తెలిపారు. జిల్లాలో గంజాయి వర్తక దారులను, పండించే వారిని, వినియోగదారులను గంజాయి పై ఉక్కు పాదం వేసి అణచివేస్తామని తెలిపారు. ముఖ్యంగా యువతకు మారుమూల గ్రామాలలోని ప్రజలకు గంజాయి పై అవగాహన కల్పించి మరియు వాటి వల్ల కలిగే అనర్థాలను తెలియజేసి చైతన్యపరచడం జరుగుతుందని తెలిపారు. గంజాయి పండించి వాటిని ప్రోత్సహించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ధి సౌకర్యాలను రాకుండా జిల్లా పాలనా యంత్రాంగానికి సిఫార్సు చేస్తామని తెలిపారు. గంజాయి వర్తకులు వ్యాపారులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, గంజాయి సరఫరాదారులు ప్రతి ఒక్కరిపై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, తప్పు చేసిన ప్రతి ఒక్కరిని విడిచి పెట్టేది లేదని హెచ్చరించారు. గత నెల పదవ తారీకు నుండి ఇప్పటివరకు జిల్లాలో 34 గంజాయి కేసులు నమోదయ్యాయి, అందులో 56 మంది నిందితులను అదుపులోకి తీసుకొని కటకటాల కు తరలించడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు నమోదైన కేసులలో 12 కిలోల డ్రై గాంజా మరియు 181 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని వాటి విలువ బహిరంగ మార్కెట్లో రూ 23,21,550-ఉంటుందని తెలిపారు. అందరి సమిష్టి కృషితో ఎట్టి పరిస్థితుల్లోనూ గాంజాయ్ జిల్లాలో కనబడకుండా చేస్తాం అన్నారు. ఇప్పటివరకు జిల్లా నందు గంజాయి సాగు చేస్తూ నమోదైన నాలుగు కేసులలో నిందితులకు ప్రభుత్వ పథకాలు రాకుండా చర్యలను తీసుకున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో ఏడి బి- ఎన్ఏబి ఆదిలాబాద్ నార్కోటిక్ బ్యూరో మొదలై చురుకుగా విధులు నిర్వర్తిస్తుందని, గంజాయిని పండించే వారిని వర్తకులను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. అదేవిధంగా గంజాయి పై మాదక ద్రవ్యాల పై ఎలాంటి సమాచారం అయినా 8712659973 నంబర్ కు వాట్సప్ ద్వారా తెలియజేయాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ కి ఘనంగా సన్మానం

ఉదయం న్యూస్ వనపర్తి



ఈరోజు వనపర్తి పట్టణంలో బి సి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ ని బీసీ ఎస్సీ ఎస్టీ ఆదివాసి మైనారిటీ కుల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ " సోషల్ డెమోక్రటిక్ జేఏసీ" తెలంగాణ రాష్ట్ర చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనందున బి సి ఎఫ్ రాష్ట్ర జిల్లా మండల స్థాయి నాయకులు ఆయన స్వగృహంలో శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి గా తెలంగాణ రాష్ట్ర బహుజన్లను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యం స్థాపన కోసం చిత్తశుద్ధితో కృషి చేసే నాయకుడని , అందుకే తన ఉపాధ్యాయ ఉద్యోగ జీవితానికి నాలుగున్నర సంవత్సరాల ముందే స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకొని మహాజన సంక్షేమ రాజ్య స్థాపన లక్ష్యంగా సమాజం కోస
ం కృషి చేస్తున్న చెన్నరాములు త్యాగం వెలకట్టలేనిదని అమడబాకుల రామన్ గౌడ్ మాజీ ఎంపిటిసి కొనియాడారు . ఈ కార్యక్రమంలో %దీజఖీ% రాష్ట్ర కార్యదర్శులు కే వెంకటేశ్వర్లు, ఏర్పుల తిరుపతి యాదవ్ , %దీజఖీ% జిల్లా ప్రధాన కార్యదర్శి పి తిరుపతయ్య యాదవ్ , మహాజన రైతు సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సంధ్య పాగ వెంకటేష్ , ఎస్ సి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బహుజన రమేష్, తెలంగాణ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు బంగ్లా కృష్ణయ్య , మహాజన మహిళా సమాఖ్య శ్రీరంగాపురం మండలాధ్యక్షురాలు వీరపాగ కవిత , సుజాత, %దీజఖీ% పెబ్బేరు మండల ప్రధాన కార్యదర్శి శివ కుమార్ నాయుడు , %ూజఖీ% గణపురం మండల అధ్యక్షులు మిద్దె యాదగిరి , నరేందర్ గౌడ్ , బెక్కరి శ్రీనివాసులు ముదిరాజ్ , పుట్టపాకుల బాలు , జీవన్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎదిగిన నేత

బద్వేలు ఉదయం ప్రతినిధి




సాధారణ రైతు కుటుంబంలో జన్మించినప్పటికీ సామాజిక సేవ రాజకీయాల పట్ల ఆసక్తి ఉన్నటువంటి నేతలకు తప్పనిసరిగా పార్టీ అధినేతల గుర్తింపు ఉంటుందని తద్వారా సముచిత పదవులు దక్కుతాయని ఎన్నో సందర్భాలలో రాజకీయ రంగంలో నిరూపితమైంది బద్వేలు నియోజకవర్గం మండలంలోని వేములూరు గ్రామానికి చెందిన సూర్యనారాయణ రెడ్డి సామాజికంగా ఆర్థికంగా అంచెలంచలు ఎదుగుతూ కూటమి ప్రభుత్వ ఆశీర్వాదంతో ప్రధానంగా పార్టీ అధినేత చంద్రబాబునాయుడు నియోజవర్గ ఇంచార్జ్ విజయమ్మ సమన్వయకర్త రితేష్ రెడ్డి ల సహాయ సహకారాలతో జిల్లాస్థాయి నామినేటెడ్ పదవిని కైవసం చేసుకొని తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు.రైల్వే క్లాస్ 1 కాంట్రాక్టర్ గా పలు రాష్ట్రాలలో పనులు చేస్తూ నియోజకవర్గానికి చెందిన ఎంతోమందికి ఉపాధి అవకాశాలను కల్పించారు. సమకాలికంగా తన సొంతం మండలమైన అట్లూరు పరిసర గ్రామాలలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న మంచూరు సూర్యనారాయణరెడ్డి బద్వేలు పట్టణంలో తనకున్న బంధువర్గం ద్వారా మంచి పట్టును నిలుపుకున్నారు వృత్తి రీత్యా కాంట్రాక్టర్ అయినప్పటికీ సామాజిక సేవలో స్థానిక నాయకులకు ఎవ్వరికీ తీసుకోకుండా తన సొంత డబ్బు వెచ్చించి పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించిన సూర్యనారాయణరెడ్డి కి రాజకీయపరంగా సముచిత స్థానం దక్కాలని నియోజకవర్గంలోని ఏడు మండలాల ప్రజలు కోరుకున్నారు అనడంలో అతిశయోక్తి లేదు. ప్రధానంగా కరోనా సమయంలో ఆయన అందించిన సేవలను స్థానికులు మరచిపోలేరు దివంగత మంత్రి బిజి వేముల వీరారెడ్డికి అనుచరుడిగా ఉంటూ వీరారెడ్డి కుమార్తె విజయమ్మకు ఆమె కుమారుడు రితీష్ రెడ్డికి సహచరుడిగా మారారు విద్య అభివృద్ధి కోసం పలు పాఠశాలలకు విరాళాలు అందివ్వడం బలహీన వర్గాల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించడం సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వివాహాల సందర్భంగా ఆర్థిక సహకారాన్ని అందించడం స్థానికంగా అనారోగ్య పరిస్థితులు తలెత్తినప్పుడు వైద్య ఖర్చులకు ఆ వంతు సహకారాన్ని అందించి స్థానికుల మన్ననలను పొందారు. ఆర్థికంగా తాను ఎంత ఎత్తుకు ఎదిగిన సొంత నియోజకవర్గాన్ని గుర్తుంచుకొని వారి కష్టాలలో ఉన్నానని సేవలు అందించిన సూర్యనారాయణరెడ్డి కి ప్రస్తుతం లభించిన పిసిసి బ్యాంక్ జిల్లా చైర్మన్ పదవి ఆయన సేవలకు మంచి గుర్తింపు లభించినట్లు అయింది. సాధారణ మధ్యతరగతి కుటుంబాల నుండి రాజకీయరంగంలో తమకంటూ గుర్తింపు తెచ్చుకున్న జిల్లా నాయకులలో సూర్యనారాయణరెడ్డి కూడా ఒకరు ప్రజల ప్రతిపాదనతో స్థానిక పార్టీ పెద్దల ప్రోత్సాహంతో అధిష్టానం వద్ద గుర్తింపు పొంది జిల్లాస్థాయి నామినేటెడ్ పదవిని కైవసం చేసుకోవడం అభినందించదగ్గ విషయం అట్లూరు మండలానికే కాకుండా నియోజకవర్గంలోని పలు మండలాల ప్రజలతో సంబంధ బాంధవ్యాలు కలిగి రాజకీయంగా తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న
జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ సూర్యనారాయణరెడ్డిని సీనియర్ జర్నలిస్ట్ కెపిఎం భాస్కర్ సంప్రదించగా సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు జిల్లా సహకార చైర్మన్ గా పదవి లభించడం ప్రజా ఆశీర్వాదంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల సందర్శన లో అదనపు జిల్లా కలెక్టర్ గరీమా అగ్రవాల్

బెజ్జంకి మండలములోని వీరాపూర్ సందర్శన

బెజ్జంకి ప్రతినిధి, ఉదయం న్యూస్



గ్రామములోని లబ్దిదారులతో నేరుగా మాట్లాడడం జరిగినది వారి యొక్క ఇబ్బందులను స్వయముగా అడిగి తెలుసుకున్నారు. బేసమేట్ లెవెల్ బిల్లులు రావడం లేదని, నలుగురికి మంజూరీ లేదని వారికి మంజూరీ ఇప్పించ గలరని కోరారు, లబ్దిదారులు మిగతా 44 మంది వెంటనే ప్రారంబించు కోవాలని వెంట వెంటనే డబ్బులు ఇప్పించుటకు ప్రయత్నిస్తామని అదనపు కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయములో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా త్వరలో పరిష్కరించుతామని అదనపు కలెక్టర్ గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమములో హౌసింగ్ పీడీ దామోదర్ రెడ్డి, ఎంపీడీవో, ఎమ్మార్వో, ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట

## పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

మహిళలు మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయండిర్యాగింగ్, ఇవిటీజింగ్, ఏదైనా అవమానానికి గురి అయినట్లయితే వెంటనే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 కాల్ చేయాలి.
మౌనం వీడితే మహిళా గెలిచినట్లే, మౌనంగా ఉండి కష్టాలు కోరి తెచ్చుకోవద్దు,సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలి.
సిద్దిపేట జిల్లాలోని షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు సిబ్బంది 4-2025, ఏప్రిల్ నెలలో వివిధ ప్రదేశాలలో కాలేజీలలో నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలు:
సిద్దిపేట జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసాజిల్లాలోని హాట్స్పాట్ వద్ద షీటీమ్స్ తో నిరంతరం నిఘాఈవెటీజర్స్ 45 మందిని పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.45 ఈ పెట్టి కేసులు, నమోదు చేయడం జరిగింది
హాట్స్పాట్ 36షీటీమ్స్ బృందాలు హాట్స్పాట్ 260 సార్లు సందర్శించడం జరిగింది.షీ టీమ్స్ 47 వివిధ ప్రదేశాలలో కాలేజీలలో అవేర్నెస్ కల్పించడం జరిగింది.
సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, డివిజన్లవారీగా షీటీమ్స్ పనిచేయడం జరుగుతుంది.
సిద్దిపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో ప్రైవేట్ స్కూల్, ప్రైవేట్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై నూతన చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.
పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ.



ఈ సందర్భంగా పోలీస్ కమిషన మాట్లాడుతూ. మహిళలకు పిల్లలకు నూతన చట్టాలు అండగా మరియు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుంది. మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేయుచున్నారు, గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుంది. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయాలని సూచించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 ఫోన్ చేయాలని సూచించారు.
పోక్సో, లైంగిక వేధింపులకు గురైన మహిళలకు బాలికలకు భరోసానిస్తున్న సిద్దిపేట భరోసా సెంటర్..
మహిళలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ లైంగిక దాడులకు గురి అయిన బాధ్యతలకు భరోసా కల్పించడంతోపాటు వారికి భరోసా కేంద్రము స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహయ సహకారాలను అందిస్తుంది.
భరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు భరోసా సెంటర్ నెంబర్ 08457-293098 డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి సహాయ సహకారాలు పొందవచ్చని సూచించారు.
స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లో గృహహింసకు వివిధ వేధింపులకు గురి అవుతున్న మహిళలు సంబంధించిన దరఖాస్తులు ఏప్రిల్ నెలలో 21 ఫిర్యాదులు వచ్చాయి వాటిలో నుండి భార్యా భర్తలను మరియు కుటుంబ సభ్యులను పిలిపించి 18 కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఎవరైనా మహిళలు గృహహింసకు మరియు కట్నం తదితర అంశాల గురించి వేధింపులకు గురి చేస్తే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.

# మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమిద్దాం..?

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

చారిత్రాత్మక అంతర్జాతీయ కార్మిక పోరాట దినోత్సవం మేడే ని యావత్ ప్రపంచం జరుపుకుంటున్నది. హే మార్కెట్ అమరుల త్యాగాలతో మే దినోత్సవం. 8 గంటల పని హక్కును సాధించు కోవటంతో పాటు పెట్టుబడిదారీ దోపిడికి వ్యతిరేకంగా సాగే పోరాటంలో ప్రపంచ కార్మిక వర్గాన్ని ఏకతాటి పైకి తెచ్చింది. ప్రపంచ కార్మికులారా ఏకం కండి అనే సమర నినాదాన్ని ఆచరణలో నిజం చెయ్యటంలో మహత్తరమైన శక్తిని ప్రదర్శించింది. అయినా హే మార్కెట్ ఘటనకు దారితీసిన సమస్యలు న్యాయబద్ధమైన సంపద పంపిణి, వాక్, సభా స్వాతంత్ర్యాలు, నిరుద్యోగం, మైనారిటీల హక్కులపై దాడులు, రాజకీయ అవినీతి, కార్మికులకు సంఘం పెట్టుకోవటానికి కూడా స్వేచ్ఛ లేకపోవడం వంటి సమస్యలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి.
కేంద్ర ప్రభుత్వ విధానాల వలన ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, అతి తక్కువ వేతనాలతో పని చెయ్యడం, పని భద్రత లేకపోవడం లాంటి అనేక సమస్యలతో కార్మిక వర్గం ఇబ్బందులు పడుతున్నది. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులకు రక్షణ లేకుండా చేసి దోపిడీని తీవ్రతరం చెయ్యటానికి, బ్రిటిష్ వారి కాలంలో పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లు తెస్తున్నది.



బలమైన కార్మిక ప్రతిఘటన వలన ఐదు సంవత్సరాలుగా అమలు కాకుండా ఆపగలిగాం. లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే రాబోయే కాలంలో సంఘం పెట్టుకునే హక్కుతో సహ అనేక హక్కులు కోల్పోతాము. ఇప్పటికే బహుళజాతి సంస్థలు, స్పెషల్ ఎకనామిక్ జోన్‌లలో సంఘాలు పెట్టకుండా యజమానులు అనైతిక చర్యలకు పాల్పడుతున్నారు. సంఘాలు పెట్టినవారిని విధుల నుండి తొలగిస్తున్నారు. వారికి మద్దతు ఇచ్చిన వారిని యాజమాన్యం బెదిరిస్తున్నది. సమ్మెకు దిగితే ఫైన్లు, జైలు శిక్షలు పడే పద్ధతులను ఈ కోడ్లలో ఇమిడ్చారు.
అయితే ఇటీవల తమిళనాడులో శ్యాంసంగ్ కార్మికులు యూనియన్ పెట్టుకోవడానికి చేసిన పోరాటం కార్మిక వర్గానికి స్ఫూర్తినిచ్చింది. పెట్టు బడిదారీ విధానంలో అసమానతలు తీవ్రమై పేదరికం, నిరుద్యోగం, ఆకలి పోషకాహార లోపాలు పెరుగుతు న్నాయి.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# నెడు ప్రధాని మోదీ అమరావతి టూర్ సభకు 5 లక్షల మంది 6600 బస్సులు:

**అమరావతి, ఉదయం న్యూస్**

అమరావతి పునర్‌నిర్మాణ పనులు పెద్దఎత్తున ప్రారంభం కానున్న వేళ రాజధానికి తరలివచ్చే వారి కోసం ప్రభుత్వం రవాణా వసతిని కల్పిస్తోంది. ఇందుకోసం ప్రైవేట్ విద్యా సంస్థల బస్సులు, ఆర్టీసీ బస్సులను అధికారులు ఏర్పాటు చేశారు. రాజధాని చుట్టుపక్కల ఉన్న ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, పశ్చిమ గోదావరి, ఏలూరు, ప్రకాశం జిల్లాల నుంచి ఎక్కువ మంది రానున్నారు.
ఒక్కొక్క బస్సులో 120 ఆహారపొట్లాలు, 100 అరటిపండ్లు, 120 నీటిసీసాలు, 60 ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు, 60 మజ్జిగ ప్యాకెట్లు ఉంటాయి. బస్సులు నేడు మధ్యాహ్నం 12 గంటలకు సభకు చేరుకునేలా ప్రణాళిక రూపొందించారు. దారిలో అల్పాహారం, సభకు వచ్చే సమయానికి భోజనం చేసి ప్రాంగణంలోకి చేరుకుంటారు. సభ నుంచి ప్రజలు తిరిగి బస్సు వద్దకు



వచ్చే సమయానికి రాత్రి డిన్నర్‌కు సంబంధించిన ఆహారం ఆయా బస్సుల వద్దకు చేర్చే బాధ్యత పౌరసరఫరాల శాఖ తీసుకుంది.
కిచిడి, చట్నీతోపాటు ఒక ఆరెంజ్ పండు అందరికీ అందిస్తారు. తిరుగు ప్రయాణంలో దారిలోనే డిన్నర్ ముగించుకుని ఇంటికి చేరుకుంటారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మార్గమధ్యలో ఉన్న ఆరోగ్యకేంద్రాలు, ప్రభుత్వాసుపత్రుల్లో సిబ్బంది అందుబాటులో ఉండేలా చూస్తున్నారు. సభాప్రాంగణంలో ప్రతి గ్యాలరీలోనూ ఆరుగురితో కూడిన వైద్య బృందం ఉంటుంది. ఎవరైనా అస్వస్థతకు గురైతే ఎక్కడికి తరలించాలో గ్యాలరీ ఇంఛార్జ్ అధికారి సమన్వయం చేసుకుంటారు.
ప్రధాని మోదీ అమరావతి పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు
అధికారులను ఆదేశించారు. రాజధాని అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని రానున్న తరుణంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విజయవాడ
కలెక్టరేట్?లో సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. మోదీ అమరావతి పర్యటనను విజయవంతం చేయాలని బాపట్ల జిల్లా ప్రజా ప్రతినిధులకు మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ కొలుసు పార్థసారథి దిశానిర్దేశం చేశారు.

# 500 నోటు రద్దు.? ఇకపై ఏటీఎం లో 200..100 నోట్లే ఆర్బీఐ కీలక నిర్ణయం:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2025 సెప్టెంబరు నాటికి దేశంలోని 75 శాతం ఏటీఎం లలో రూ.100, రూ.200 నోట్లను అందుబాటులో ఉంచాలని బ్యాంకులను ఆదేశించింది. ఈ నిర్ణయం రూ.500 నోటు పై ఆధారపడటాన్ని తగ్గించే లక్ష్యంతో ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.
దేశంలోని 75 శాతం ఏటీఎం లో సెప్టెంబర్ 2025 నాటికి 100, 200 రూపాయల నోట్లను అప్‌లోడ్ చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలోని బ్యాంకులను ఆదేశించింది. ఆర్బీఐ చేసిన ఈ సూచన తర్వాత, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.500 నోటుపై ఆధారపడటాన్ని తగ్గించాలని కోరుకుంటుందని నిపుణులు భావిస్తున్నారు. దీంతో రూ.500 రూపాయల నోటును కూడా రద్దు చేస్తారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. మరి ఈ అంశంపై నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు చూద్దాం.
బ్యాంకింగ్ నిపుణుడు వాయిస్ ఆఫ్ బ్యాంకింగ్ వ్యవస్థాపకుడు అశ్వని రాణా ప్రకారం. దేశంలోని ఏటీఎం లద్వారా ఉపసంహరించుకునే నగదులో రూ.100, రూ.200 నోట్లపై ఆధారపడటాన్ని పెంచాలని ఆర్‌బిఐ కోరుకుంటోంది. అలాగే, నగదు కోసం రూ.500 నోటుపై ఆధారపడటాన్ని తగ్గించాలని అనుకుంటోంది. పెద్ద నోట్లపై ఆధారపడటాన్ని తగ్గించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రూ.2000 నోట్లను చెలామణి నుండి తొలగించింది. రూ.2000 నోటును




చెలామణి నుండి తొలగించినట్లే, రూ.500 నోటును కూడా చెలామణి నుండి తొలగించ బోతున్నారా? అంటే దీనికి రిజర్వ్ బ్యాంక్ మాత్రమే సమాధానం చెప్పగలదు. కానీ సూచనలు ఇలా ఉన్నాయి. అది ఇప్పుడే జరగవచ్చు లేదా జరగకపోవచ్చు కానీ రాబోయే సంవత్సరంలో జరిగితే అది పెద్ద విషయం కాదని రానా అంటున్నారు.
ఇండియాలో డిజిటల్ లావాదేవీలు వేగంగా పెరిగాయని, డిజిటల్ కరెన్సీ ఈ-రూపాయిని ప్రవేశపెట్టడానికి ఆర్‌బిఐ సన్నాహాలు చేస్తోందని రాణా అన్నారు. అటువంటి పరిస్థితిలో రిజర్వ్ బ్యాంక్ కూడా కరెన్సీ ముద్రణ ఖర్చును తగ్గించాలని కోరుకుంటుంది. నిజానికి, ప్రభుత్వం నోట్ల ముద్రణకు భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అందువల్ల, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చిన్న నోట్లను ఏటీఎం, లలో ఎక్కువ చెలామణిలోకి తీసుకురావాలని కోరుకుంటోంది. రూ.2000 నోటు లానే రూ.500 నోటు సరఫరాను క్రమంగా ఆర్బీఐ తగ్గించాలని భావిస్తున్నట్లు నిపుణులు అభిప్రాయపడ్డారు.

# ప్రైవేటు స్కూళ్లకు సర్కార్ వార్నింగ్.?

## ర్యాంకులు ప్రకటిస్తే గుర్తింపు రద్దు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

తెలంగాణ ప్రభుత్వం పదవతరగతి ఫలితాలను విడుదల చేసిన సంగతి తెలిసిందే. రిజల్ట్ వచ్చిందంటే చాలు ప్రైవేటు పాఠశాలలు ర్యాంకుల మోత మోగించినట్టు ప్రచారం మొదలు పెడతాయి. ఒకటి..ఒకటి..ఒకటి, రెండు, రెండు రెండు అంటూ టీవీల్లో పేపర్లలో యాడ్స్ ఇస్తుంటాయి. అయితే అలాంటివి చేస్తే చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించింది. ర్యాంకులు ప్రకటిస్తే స్కూల్




గుర్తింపు రద్దు చేస్తామని వార్నింగ్ ఇచ్చింది.
జీవో ఎం.ఎస్ నంబర్.145 ప్రకారం 1997-98 నుండి ర్యాంకులను ప్రకటించడం లేదని తెలిపింది. ఏ మేనేజ్మెంట్ లేదా సంస్థ అయినా ఈ ఉత్తర్వులు ఉల్లంఘించి ర్యాంకులు ప్రకటిస్తే చట్ట ప్రకారం వాటి గుర్తింపు రద్దు చేసే అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే ర్యాంకులు ప్రకటించడం వల్ల తక్కు మార్కులు వచ్చిన విద్యార్థుల తల్లి దండ్రులు వారిని మందలించే అవకాశం ఉంది. వ్యాపారం కోసం స్కూళ్లు చేసే ప్రకటనల వల్ల విద్యార్థులు మానసిక ఆందోళన చెందే అవకాశం కూడా ఉంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

# రాష్ట్రాలన్నింటికీ చుక్కాని తెలంగాణ భూభారతి చట్టం.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.ఇందిరమ్మ పాలనలో ప్రజల భూ సమస్యలు తీర్చడానికి తెచ్చిన భూ భారతి చట్టం దేశంలోని అనేక రాష్ట్రాలకు చుక్కాణిలా పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం పలు అభివృద్ధి పనుల ప్రారంభాలు, శంకుస్థాపన కార్యక్రమాల అనంతరం పట్టణంలోని కళ్యాణసాయి ఫంక్షన్ హాల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర ఆబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గత ప్రభుత్వం నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులు కలసి వారి స్వార్థం కోసం ధరణి చట్టాన్ని తీసుకువచ్చారు కానీ నిబంధనలు పెట్టడం మరిచారని ఆయన పేర్కొన్నారు. లోపభూయిష్టమైన ధరణి చట్టం వల్ల రైతులు పడుతున్న సమస్యలు, ఇబ్బందులను గమనించి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి ఆనాడు రాష్ట్రంలో కాంగ్రెస్ ను ఆదరిస్తే ధరణి చట్టాన్ని బంగాళా ఖాతంలో పడేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం దేశంలోని 18 రాష్ట్రాల్లో పర్యటించి అక్కడ ఉన్న భూ చట్టాలను అధ్యయనం చేసి వాటిలోని మంచి అంశాలను, రెవెన్యూ అధికారులు, న్యాయ కోవిదులు, రైతులతో చర్చించి ధరణిలో ఉన్న సమస్యలు అన్నింటికి పరిష్కారం చూపే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చి ఏప్రిల్ 14 న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి రోజున తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అంకితం చేయడం పాస్ పుస్తకంలో ఏదైనా తప్పులు జరిగితే సరిదిద్దుకునేందుకు ధరణిలో ఎలాంటి



అవకాశం ఉండేది కాదని.
నేడు భూ భారతి చట్టంలో సవరించుకునే అవకాశం కల్పించారు. అధికారులు తప్పు చేస్తే చేసిన తప్పును సరిదిద్దేందుకు రైతులు కోర్టుల చుట్టూ తిరుగుతూ మంగళ సూత్రాలు అమ్ముకొని రైతులు రోడ్డున రోడ్డున పడ్డారని ఆయన అన్నారు.అదే భూ భారతి చట్టంలో రూపాయి ఖర్చు లేకుండా తహసిల్దార్ తప్పు చేస్తే ఆర్డీఓ కు, ఆర్డీఓ తప్పు చేస్తే కలెక్టర్ అక్కడ కూడా న్యాయం జరగకుంటే సి.సి ఎల్. ఏ లేదా ట్రిబ్యునల్ లో ఫిర్యాదు చేసుకునే అవకాశం భూ భారతి లో కల్పించడం జరిగింది వివరించారు. భూమి రిజిస్ట్రేషన్ చేయిస్తే ముందుగా సర్వే చేయించి భూమి పటాన్ని పాస్ పుస్తకంలో ముద్రించడం జరుగుతుంది.సర్వే చేయడానికి ప్రస్తుతం ఉన్న సర్వేయర్లను 1000 మందికి పెంచడం జరుగుతుందన్నారు.అదేవిధంగా ప్రతి మండలానికి 10 మంది సర్వేయర్ల చొప్పున ప్రైవేట్ సర్వేయర్లను శిక్షణ ఇచ్చి వారి సేవలు వినియోగించుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. గ్రామ రెవెన్యూ అధికారులను త్వరలోనే ప్రతి గ్రామానికి నియమించుకోవడం జరుగుతోందన్నారుభూ భారతి చట్టాన్ని రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంచుకొని వాటిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. త్వరలోనే ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని తీసుకొని అందులో రెవెన్యూ సదస్సులు నిర్వహించి అధికారులే ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తారని తెలిపారు. జూన్ 2 నుండి ఆగస్టు 15 వరకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. భూ భారతి చట్టాన్ని చిత్త శుద్ధితో అమలు చేసి రైతులకు న్యాయం చేసి సమస్యలు పరిష్కరించి రైతులకు అండగా నిలవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.కార్యక్రమం లో రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా . జి. చిన్న రెడ్డి , నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి , దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి డి.సి.సి.బి. అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి , మైనారిటీ కార్పొరేషన్ అధ్యక్షుడు ఒబెదుల్లా కొత్వాల్ , %జూ౩ు౩% సభ్యులు శంకర్ ప్రసాద్గారు,.
మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ , వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చెందర్ , మాజీ ఎంపీపీలు, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్ ఆర్డీఓ సుబ్రమణ్యం , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో ఉపాధి హక్కులను కాపాడుదాం



ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. రాజు

**ఉదయం న్యూస్ మా ప్రతినిధి కోసిగి:-**

అంతర్జాతీయ శ్రామిక దినం మేడే సందర్భంగా ఉపాధి కూలీల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు ఈ కార్యక్రమాని ఉద్దేశించి ఏఐవైఎఫ్ జిల్లా సహాయక కార్యదర్శి ఎం. రాజు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్ మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు ఎనిమిది గంటల పని విధానం కోసం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించుకున్నారని, ఈ సందర్భంగా ఆనాటి పోలీసులు కార్మికులపై కాల్పులు జరపడం ఆ కాల్పుల్లో 8 మంది కార్మికులు అమరులయ్యారని, కార్మిక ఉద్యమానికి నాయకత్వం వహించిన నాయకులకు ఉరిశిక్షల విధించారని వారు తెలిపారు. దేశవ్యాప్తంగా యాజమాన్యాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం తిరుగుబాటు జెండాను ఎగరవేసింది. దీంతో దిగివచ్చిన యాజమాన్యం ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇది కార్మికులు సాధించిన విజయం అని వారు తెలిపారు. ఈ మహత్తరమైన పోరాటంలో రక్తంతో తడిసిన జెండానే ఎర్రజెండాగా ఇవాళ ప్రజల ముందు నిలిచిందని వారు అన్నారు.నేడు ఉపాధి హామీ పథకం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తామని, గ్రామాలలో
వలసలు ఆపుతామని చెబుతున్న పాలకులు ఆ వైపు చొరవ చూపటం లేదని అన్నారు. పెండింగ్లో ఉన్నటువంటి బిల్లులను విడుదల చేయాలని, ఉపాధి హామీ పథకాలకు కూలీలకు సరైన వసతులు కల్పించి వారికి పనులకు అవసరమైన సామాగ్రిని ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉపాధి హామీ పథకం కూలీలంతా కలసి ప్రభుత్వ కార్యాలయల ముందు ధర్నాలు చేపడతామని వారు హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు విద్యార్థి, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# కార్మిక చట్టాల అమలుకు మనమంతా కృషి చేయాలి..

## సిఐటియు మండల కార్యదర్శి పోతురాజు..

**డుంబ్రిగుడ మే1(ఉదయం న్యూస్):**



కార్మికుల ప్రాథమిక హక్కుగా దకలు పడిన కార్మిక చట్టాల అమలకు మనమంతా కలిసికట్టుగా కృషి చేయాలని సిఐటియు మండల కార్యదర్శి పోతురాజు అన్నారు. మండల కేంద్రంలోని ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ప్రధాన సెంటర్ తో పాటు ప్రముఖ పర్యటక కేంద్రం చాపరాయి జల విహారిలో కార్మికులతో కలిసి జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకునే హక్కులను నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. కార్మికులకు పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలని చెప్పారు. కార్మికుల హక్కుల కోసం కార్మికులు కథం తొక్కి మూకుమ్మడిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల కార్మికులు తీవ్ర నష్టపోతున్నారన్నారు. కార్మిక చట్టాలు అమలయ్యే వరకు కార్మికులంతా పోరుబాట పట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గసభ మాజీ సర్పంచ్ సురేష్ కుమార్, సత్యనారాయణ, సిఐటియు నాయకులు గురుమిసింగ్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మేడే సందర్భంగా సిపిఐ పార్టీ సభ్యత్వాల పంపిణీ

## సభ్యత్వాలు పంపిణీ చేసిన అక్కినపల్లి బాలయ్య

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మే 01:**



పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల పట్టణ పరిధిలోని ఆదర్శనగర్ లో మే డే జెండావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. మొదటి గా ప్రజా పోరాటాల దక్షితుడు, సినియర్ సి పి ఐ నాయకులు అక్కినపల్లి బాలయ్య జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బాలయ్య మేడే పండుగ ఉద్దేశించి మాట్లాడుతూ మే డే అనే ఈ రోజు వెనకాల ఎంతో మంది మన పూర్వపు కార్మిక, కర్షక, శ్రమ జీవుల పోరాట కేకలు, బలిదానాలు చాలా వున్నాయని చెప్తూ, బ్రిటీష్ వారి పరిపాలనలో పెట్టుబడిదారి వర్గం వారు 18 గంటలు పని చేయించడం వలన శారీరకంగా, మానసికంగా, అనేక రకాల రుగ్మతలతో బాధ పడ్డారని అన్నారు. పనిగంటలు తగ్గించాలని కార్మికులు ఎన్ని సార్లు చెప్పినా వినకపోవడంతో బ్రిటీష్ వారి వికృత చేష్టలు, పెట్టుబడిదారి వర్గ నిరంకుశత్వానికి విసిగి వేసారిన కార్మికులు పెట్టుబడి దారి వర్గం పై తిరగబడ్డారు అని అన్నారు. ఆ సందర్భం లో ఎంతో మంది క్షతగాత్రులై వారి రక్తంతో తడిసిన చొక్కాలను ఎత్తి చూపిస్తూ భావితరాల వారికి ఇదే పోరాట చిహ్నం అని వెలుగెత్తి చెప్పి అసువులుబాశారు అని అన్నారు. ఆనాటి నుండి ఈ మే డే కార్యక్రమాన్ని ఒక పండుగ గా జరుపుకుంటున్నాం అని అన్నారు. అయితే ఇది పండుగ మాత్రమే కాదు వారిని స్మరించుకోవడం కూడా ఇందులో భాగమే అని బాలయ్య తెలియజేసారు. కానీ నాడు వారి పోరాటం తో 18 గంటల పని దినాన్ని 8 గంటలకు కుదించి సాధించి పెట్టారన్నారు. అయితే ఈ నాటి కార్మికులు రాజకీయ పెట్టుబడి వర్గాల మత్తులో పడి రంగు రంగు ల వర్గాల పేర్లతో వారిని వారు విచ్చిన్నం చేసుకోవడం చూస్తుంటే భవిష్యత్తు భయానకం గా ఉండబోతుందని అయన అభిప్రాయ పడ్డారు. అనంతరం మేడే సందర్భంగా సి.పి.ఐ పార్టీ సభ్యత్వాలను కూడా బాలయ్య పార్టీ కార్యకర్తలకు అందించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు షేక్ కరీముల్లా,షేక్ ఆషా, కొమ్ము కరుణమ్మ, వీరయ్య, షేక్ సాహెరా, వెంకటరమణ, రవి, వెంకటేష్, కృష్ణ తదితరులు పాల్గొని మే డే కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# కొత్త పెన్షన్లు మంజూరు చేసి ఆర్థిక భరోసా కల్పించాలి

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**ఉదయం,కనిగిరి - ప్రతినిధి**



కూటమి ప్రభుత్వం అర్హులైన వారికి క్రొత్త పెంక్షన్స్ మంజూరు చేసి ఆర్థిక భరోసా కల్పించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కోరారు.ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో గురువారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి నగర్ కాలనీలో ఉదయం 06:00.గంటలు నుండి ఇంటింటికి వెళ్లి సచివాలయం సిబ్బంది ద్వారా ఆయన పెంక్షన్స్ పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అర్హత పొందిన ప్రతి ఒక్కరికి పెన్షన్స్ పంపిణి చేయడం జరిగింది.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి 10 నెలలు పూర్తి కావస్తున్నప్పటికి ఇంతవరకు కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదని అర్హత కలిగి కొత్త పెన్షన్ల మంజూరు కొరకు చాలామంది లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు.పెన్షన్ వారి కుటుంబానికి ఆర్థిక భరోసాని ఇస్తుంది కావున వారికి ప్రభుత్వం చొరవ చూపి కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేసినట్లయితే వారి కుటుంబాలలో ఆర్థిక భరోసా మరియు అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడినట్లుగా ఉంటుందన్నారు. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని కొత్త పెన్షన్ల మంజూరుకు చర్యలు తీసుకోవాలని చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసినారు.ఈ మధ్యకాలంలో 60 సంవత్సరములు పూర్తయ్యి పెన్షన్ తీసుకుంటూ భర్త చనిపోతే భార్యకు పెన్షన్ ఇచ్చే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని దాని వలన పెద్దగా ఉపయోగం లేదని, చాలామంది భర్త చనిపోయిన వారు వికలాంగులు మరియు వృద్ధులు కొత్త పెన్షన్ మంజూరు కొరకు ఎదురుచూస్తున్నారని,వారికి ఆర్థిక వ్యవస్థ తీరాలంటే వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి.అలాగే డయాలసిస్ పెన్షనర్ల విషయంలో ప్రభుత్వం వారికి వస్తున్న పెన్షన్లు ఆపి అర్హతపై విచారణ చేస్తున్నారని అలా కాకుండా పెన్షన్లు ఇస్తూ విచారణ జరిపి అనర్హులను గుర్తించి వారికి పెన్షన్ ఆపితే బాగుంటుంది,కావున ప్రభుత్వం పెన్షనర్ల విషయంలో చాలా జాగ్రత్తగా మరియు స్పష్టంగా చర్యలు తీసుకొని తక్షణమే పెన్షనర్లకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ అబ్దుల్ గఫార్ కోరినారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది అడ్మిన్ సునీల్ కుమార్, మనోహర్,పద్మ,లక్ష్మీ, స్థానిక నాయకులు గోపాల్ అంజయ్య శ్రీను మురళి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు వేసవి సెలవులు:

## గురువారం నుండి నెలరోజుల పాటు అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




అంగన్ వాడీ కేంద్రాలకు గురువారం నుంచి నెల రోజుల పాటు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించింది.
తల్లిదండ్రులు, అంగన్ వాడీ యూనియన్ల విజ్ఞప్తి మేరకు మహిళా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క నిర్ణయం తీసుకున్నారు. ఆమె ఆదేశాల మేరకు అధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.
అమీర్ పేట వెంగళరావునగర్ లోని కమిషనరేట్ లో బుధవారం అంగన్ వాడీ యూనియన్ నేతలతో డైరెక్టర్ కాంతి వెస్లీ సమావేశమయ్యారు. అనంతరం సెలవులు ప్రకటించారు.ఎండలు మండుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సెలవుల్లో కూడా అంగన్ వాడీ పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు గుడ్లు, సరుకులు అందిస్తామని డైరెక్టర్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ నెల రోజులు అంగన్ వాడీ టీచర్లు ఇంటింటి సర్వే, ఇండ్లకు వెళ్లి ఆరేండ్ల లోపు పిల్లలను అంగన్ వాడీ కేంద్రాల్లో చేర్చేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డైరెక్టర్ ఆదేశించారు. సెలవులు ఇచ్చినందుకు ప్రభుత్వానికి యూనియన్లు ధన్యవాదాలు తెలిపారు.కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లకు గుడ్ న్యూస్:ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల్లో పనిచేస్తున్న సీఆర్టీలు కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ల లకు 21 రోజుల సమ్మెకాలంకు వేతనాలు, మరణిస్తే అంత్యక్రియల కోసం రూ.30 వేలు ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా బుధవారం ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ శరత్ ఉత్తర్వులు జారీ చేశారు.

# హక్కుల కోసం పోరాడిన కార్మికుల విజయ గీతిక...

**శ్రమజీవుల సంఘటిత శక్తికి ప్రతీక... మేడే..**
**దేవనకొండలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే.. వేడుకలు.**
**మేడే ను పురస్కరించుకొని క్రాస్ రోడ్ టర్నింగ్ నందు ఏఐటియుసి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహణ...**

**ఉదయం న్యూస్ :దేవనకొండ మే 1**




కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పిడికిలి బిగించి కార్మిక హక్కుల రక్షణ కోసం మేడే రోజున ప్రతినబూనుతోందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.మద్దిలేటి శెట్టి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎం. నరసరావు లు తెలిపారు. గురువారం మే డే 139వ దినోత్సవం పురస్కరించుకొని దేవనకొండలో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆటో మరియు హమాలీ కార్మికుల సమక్షంలో పలు చోట్ల అరుణ పతాకాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... పోరాడి సాధించుకున్న హక్కులు, సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా కనుమరుగు అవుతున్నాయని రక్తం చిందించి సాధించిన కార్మికచట్టాలు కళ్లెదుటే ఆవిరవుతున్నాయని కొత్తహక్కులు, నూతన సంక్షేమ పథకాలు సాధించడం మాటేమోకానీ ఉన్న హక్కులు,సౌకర్యాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యత ఉన్నదన్నారు. శ్రామికవర్గ హక్కుల దినంగా యావత్తు ప్రపంచ కార్మికవర్గం 139వ మేడేను జరుపుకొంటోందని కార్మికవర్గహక్కుల పరిరక్షణ కోసం కర్తవ్యదినంగా నూతన హక్కులసాధనవ్యవస్థలు, పాలకులు మారుతుంటే కార్మికుల హక్కులు, సంక్షేమ చట్టాలు మరిన్ని అమలు కావాల్సి ఉండగా దానికి విరుద్ధంగా నేడు పరిస్థితి మారుతోందని ప్రస్తుత పాలకుల విధానాలు పాత హక్కులన్నీ హరించి వేస్తుండడం కార్మికులను కలవరపరు స్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు, కార్మిక విధానాలు దేశ వ్యాప్తంగా కార్మికవర్గాన్ని ఆందోళనలకు గురి చేస్తున్నాయని 8గంటల పని విధానం స్థానంలో 12గంటల పని విధాన అమలుకు పారిశ్రామిక వేత్తలు పూనుకుంటున్నారని సమానపనికి సమాన వేతనం చట్టాలు అమలు కావడం లేదని కార్మికులు వాపోతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చడం, లాభాల్లో నడుస్తున్న రైల్వేలు బొగ్గు పరిశ్రమ, విశాఖ ఉక్కు లాంటి 37ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రవేటీకరించడం లాంటి చర్యలు కార్మికవర్గాన్ని పోరాట మార్గంలోకి మళ్లిస్తున్నాయని కరోనా కాలంలో కడగండ్ల పాలైన కార్మికవర్గం నేడు ఉక్రెయినపై రష్యా దాడి సాకుతో మరింత ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కుంటోందన్నారు. భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అందక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు తెలిపారు. అనంతరం 139 వ మేడే దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆటో, హమాలీ కార్మికుల చేయుతతో దేవనకొండ క్రాస్ రోడ్ టర్నింగ్ నందు ఏఐటియుసి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి దేవనకొండ సిఐ వంశీనాథ్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు హమాలీ కార్మికులుఏఐటీయూసీ నాయకులు దస్తగిరి బడే సాహెబ్ రామ్ లక్ష్మణ్ గంగన్న మల్లికార్జున రాజన్న ఉస్మాన్ గోపాల్ రంగయ్య వెంకటేశు దస్తగిరి రామస్వామి మురళి రమేష్ ఇస్మాయిల్ మాదన్న బడేసా పాల్గొన్నారు.

# రాష్ట్ర వికలాంగుల పెన్షన్ పెంపు పై పోరుబాటయాత్ర విజయవంతం

**డా"మల్లెల ఆల్ ఫ్రైడ్ రాజు రాష్ట్ర వికలాంగుల గౌరవ అధ్యక్షులు**
**పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు**
**డా"మల్లెల ఆల్ ఫ్రైడ్ రాజు సామాజికవేత్త మల్లెల గ్రూప్ అధినేత**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఎమ్మిగనూరు పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వికలాంగుల హక్కుల సమస్యలపై వారికి వెన్నంటూ ఉంటూ 2024 జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వికలాంగుల హక్కులు పెన్షన్ పెంపు పై 100 కిలోమీటర్ల పొరబాట యాత్రలో 2000 వేల మందితో కలిసి అప్పటి ప్రభుత్వానికి ప్రతిపక్షానికి వికలాంగుల సమస్యలను ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా ద్వారా విన్నవించారు అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మేము ఎంచుకున్న సమస్యల పరిష్కారానికి సూపర్ సిక్స్ మేనిఫెస్టో లో లేనప్పటికీ ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్సీ గౌ"శ్రీ బీటీ నాయుడు గారు గౌ"శ్రీ బి.వి జయనాగేశ్వర్ రెడ్డి గారు ప్రస్తుతం ఎమ్మెల్యే , గౌ"శ్రీ యన్ చంద్రబాబు నాయుడు గారు ప్రస్తుతం ముఖ్యమంత్రివర్యులు గౌ"శ్రీ నారా లోకేష్ ప్రస్తుతం విద్యా శాఖ మంత్రి కి చెప్పడం ఎన్నికల హామీలలో ఒకటిగా చేర్చి అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచుతామని శాశ్వతంగా బెడ్లోనే ఉన్న వికలాంగులకు 15000వేల రూపాయలు పెంచుతామని హామీ ఇవ్వడం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలు నిలబెట్టుకుని వికలాంగులకు గౌరవ పెన్షన్ అందించినందుకు గాను ఫిలిం ఛాంబర్ విజయవాడ 30వ తేదీన ఆత్మీయ అభినందన సభ ఏర్పాటుచేసి డా" మల్లెల ఆల్ ఫ్రైడ్ రాజు రాష్ట్ర వికలాంగుల గౌరవ అధ్యక్షులు గారిని ఆహ్వానించిన
రాష్ట్ర గ్రంధాలయాల చైర్మన్ శ్రీ కోటేశ్వరరావు
రాష్ట్ర అందుల ఉద్యోగస్తుల చైర్మన్ శ్రీ రవీంద్రబాబు
జిల్లా అధ్యక్షులు ఎం వీరేష్ జిల్లా ట్రెజరర్ బి గిరిబాబు
జిల్లా ఈసీ మెంబర్ బి లక్ష్మి
శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు కులాలకు మతాలకతీతంగా పేదవాడి సమస్యలను విన్న వెంటనే స్పందించే మంచి మనసున్న మానవతవాది డా"మల్లెల ఆల్ ఫ్రైడ్ రాజు అని నియోజకవర్గం ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరిచారు



# సీఎం వెళ్లిన కాసేపటికే పడిపోయిన ఆర్చి

**అమరావతి, ఉదయం న్యూస్**

సీఎం వెళ్లిన కాసేపటికే పడిపోయిన ఆర్చిఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నారంపేట పర్యటనలో పెద్ద ప్రమాదం తప్పింది. నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం నారంపేటలో సీఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన ఆర్చి పడిపోయింది. నారంపేటలో పర్యటన అనంతరం సీఎం కాన్వాయ్ ముందుకు వెళ్లిన కొన్ని నిమిషాలకే ఆర్చి పడిపోయింది ఈ ఘటనలో ఎవరూ గాయపడక పోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

## పాతపద్ధతిలో విఐపి బ్రేక దర్శనాలు

తిరుమల:తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనాల కొత్త షెడ్యూల్ గురువారం నుంచి అమల్లోకి వచ్చింది. గతంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు ఉదయం 5.30 గంటలకు మొదలై ఉదయం 11 గంటలకు ముగిసేవి. అయితే రాత్రి వేళల్లో కంపార్టుమెంట్లలో వేచి ఉండే భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించాలనే ఉద్దేశంతో గతంలో వీఐపీ బ్రేక్ దర్శనాలను ఉదయం 10 గంటలకు మార్చారు. అయినప్పటికీ జనరల్ బ్రేక్ దర్శన భక్తులకు మాత్రం ఉదయం 8 గంటల నుంచి 10 గంటలోపు దర్శనం చేయిస్తున్నారు. ఇక, రెండవ నైవేద్యం గంట..

అంటే ఉదయం 10 గంటల తర్వాత ప్రొటోకాల్, రెఫరల్, శ్రీవాణి, ఉద్యోగులకు దర్శనం చేయిస్తున్నారు. దాదాపు మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ బ్రేక్ దర్శనాలు నడుస్తున్నాయి. కూటమి ప్రభుత్వంలో ఏర్పాటైన ధర్మకర్తల మండలి తిరిగి బ్రేక్ దర్శనాల్లో పూర్వపు విధానాన్ని అమలుచేయాలని తీర్మానించింది. ఇందులో భాగంగా గురువారం నుంచి తిరిగి పాత పద్ధతిలో బ్రేక్ దర్శనాలను ప్రవేశపెట్టేందుకు టీటీడీ సిద్ధమైంది. ప్రొటోకాల్, రిఫరెల్, జనరల్ బ్రేక్ దర్శనాలను ఉదయం 7.30 గంటల లోపు పూర్తి చేసి తర్వాత వీలైనంత మంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించి తిరిగి 10.15 గంటల నుంచి 11.30 గంటలలోపు శ్రీవాణి, టీటీడీ ప్రస్తుత, రి-టైర్డ్ ఉద్యోగులకు దర్శనం కల్పించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఇక సిఫారసు లేఖలపై బ్రేక్ దర్శనాలనూ గురువారం నుంచి రద్దు చేసిన క్రమంలో ఉదయం గంట, మధ్యాహ్నం గంటన్నర అదనంగా సామాన్య భక్తులకు దర్శన సమయం లభించనుంది.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా బంగారం పట్టివేత?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రూ.3.45 కోట్ల విలువైన 3.5 కిలోల బంగారాన్ని గురువారం డీఆర్ఐ అధికారులు పట్టుకున్నారు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. మొత్తం 30 బంగారు కడ్డీలను మస్కట్ ద్వారా దుబాయ్ నుంచి వచ్చిన ఓ భారతీయ ప్రయాణీకుడు అక్రమ రవాణాకు ప్రయత్నించాడు. అతడితో పాటు, సహకరించిన ఇద్దరు విమానాశ్రయ గ్రౌండ్ హ్యాండ్లింగ్ సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బి వి. జయ నాగేశ్వర్రెడ్డి



**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్**

ప్రతినిధి ఎమ్మిగనూరు మండలం పరిధిలోని కోటెకల్ పంచాయితీకి చెందిన బోడబండ గ్రామంలో నేడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ “ఇది కేవలం పింఛను కాదు, ప్రజల జీవన గమ్యానికి టీడీపీ ఇచ్చే గ్యారెంటీ” అని పేర్కొన్నారు.ఇచ్చిన మాట ప్రకారం, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం తెలుగుదేశం పార్టీ నేడు మే 1వ తేదీ నుంచి ఎన్టీఆర్ భరోసా పథకం పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకువచ్చింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 89,788 వితంతువులకు నెలకు రూ.4,000 చొప్పున పింఛన్లు అందుతున్నాయని, ఈ పథకం వలన వితంతువులు జీవితాల్లో భరోసా కలుగుతోందని ఆయన అన్నారు.సంక్షేమమే లక్ష్యంగా %-% చెప్పిన మాట నిలబెట్టుకుంటూ, నందమూరి తారక రామారావు గారి ఆశయాలను చంద్రబాబు గారు కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు పేర్కొన్నారు. ఇది ప్రజల జీవితాల్లో వెలుగు నింపే తెలుగుదేశం సంకల్పానికి నిలువెత్తు ఉదాహరణ అని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై ఆ డబ్బులు ఇవ్వరు..

ఏపీ: ఏపీలోని సాంఘిక సంక్షేమ గురుకులాలు, గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి కాస్మెటిక్స్ కోసం నగదుకు బదులుగా రెండు నెలలకోసారి 12 రకాల వస్తువులతో కూడిన కిట్‌ను అందించనున్నారు. బాలికలకు హెయిర్ బ్యాండ్, సబ్బులు, టూత్ పేస్ట్ వంటివి, బాలురకు క్షవరానికి డబ్బులు ఇవ్వనున్నారు. గతంలో తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంలో సమస్యలు తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఏపీ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ గురుకులాలు, గిరిజన ఆశ్రమ



పాఠశాలల్లో చదివే విద్యార్థులకు శుభవార్త చెప్పింది. ఇకపై కాస్మెటిక్స్ కోసం ఎదురుచూపులు ఉండవు.. కాస్మెటిక్స్ బదులుగా డబ్బులు కాకుండా.. 2025-26 విద్యా సంవత్సరం నుంచి రెండు నెలలకోసారి 12 రకాల వస్తువులతో కూడిన కిట్‌ను నేరుగా విద్యార్థులకే అందించనున్నారు. ఇప్పటివరకు నగదు రూపంలో ఇస్తున్న ఛార్జీలకు బదులుగా ఈ కొత్త విధానాన్ని తీసుకురానున్నారు. దీని ద్వారా విద్యార్థుల కష్టాలు తీరుతాయని అధికారులు భావిస్తున్నారు.

ప్రస్తుతం కాస్మెటిక్ ఛార్జీలను విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తున్నారు. దీనివల్ల కొన్ని ఇబ్బందులు వస్తున్నాయని అధికారులు గుర్తించారు. ఈ సమస్యలపై అధ్యయనం చేయడానికి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ కొన్ని లోపాలను గుర్తించి.. కొన్నిసార్లు సాంకేతిక కారణాల వల్ల డబ్బులు తల్లుల ఖాతాల్లో జమ కావడం లేదంటున్నారు. పిల్లలు చదివే గురుకులాలు ఇళ్లకు దూరంగా ఉండటం వల్ల డబ్బులు సకాలంలో అందడం లేదని.. దీనివల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ఆరేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందన్నారు.

ఈ సమస్యల రాకుండా కమిటీ కొన్ని ప్రతిపాదనలు చేసింది.. అందుకే వస్తువులనే (కిట్‌ను) నేరుగా అందించాలని నిర్ణయించారు. సాంఘిక సంక్షేమ గురుకులాల అధికారులు టెండర్ల ద్వారా వస్తువులను సరఫరా చేయనున్నారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారులు గిరిజన సహకార సంస్థ(జీసీసీ) ద్వారా ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు వస్తువులను సరఫరా చేయించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. త్వరలోనే ఈ కొత్త



విధానం అమల్లోకి రానుంది. విద్యార్థులు ఇకపై ఎలాంటి ఇబ్బందులు అవసరం లేదంటున్నారు అధికారుల. ఈ మేరకు తరగతుల వారీగా ప్రభుత్వం అందిస్తున్న కాస్మెటిక్ ఛార్జీలకు తగిన విధంగా.. ఆ కిట్‌లో ఉండాల్సిన వస్తువుల ధరలను అంచనా వేశారు.. మొత్తం 12 రకాల వస్తువులను ప్రభుత్వం నియమించిన కమిటీ ప్రతిపాదించింది.

5 నుంచి ఇంటర్మీడియట్ తరగతుల విద్యార్థులను మూడు కేటగిరీలుగా అధికారులు విభజించారు. కాస్మెటిక్ ఛార్జీలకు సంబంధించి '5, 6 తరగతులకు 11 రకాల వస్తువులు, 7, 8, 9, 10 తరగతులు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు 12 రకాల వస్తువులతో కూడిన కిట్' అందిస్తారు. బాలికలకు హెయిర్ బ్యాండ్, పౌడర్, సబ్బు, డిటర్జెంట్ సబ్బు, టూత్ పేస్ట్, టూత్ బ్రష్, టంగ్ క్లీనర్, కొబ్బరి నూనె, వాషింగ్ ఫౌడర్ (సర్ఫ్) రిబ్బన్, వ్యాజిలిన్, రబ్బర్ బ్యాండ్‌లను అందిస్తారు. అయితే బాలురకు కిట్‌తోపాటుగా.. ప్రతి నెలా క్షవరానికిగాను అదనంగా రూ.50 చొప్పున రెండు నెలలకు కలిపి రూ.100 ఇవ్వనుంది ప్రభుత్వం.



# యునిసెఫ్‌తో ప్రభుత్వం ఒప్పందం..

ఏపీ: రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపయోగపడేలా ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. యువతలో నైపుణ్యాలను అభివృద్ధి చేసి మెరుగైన ఉపాధి అవకాశా లను కల్పించేందుకు కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఏపీ ప్రభుత్వం యునిసెఫ్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఉండవల్లిలోని నారా లోకేష్ నివాసంలో జరిగిన మసావేశంలో ఎంవోయూపై యునిసెఫ్ ప్రతినిధులు, ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు సంతకాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ యువతకు శుభవార్త. యువతలోని నైపుణ్యాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. యువతలో నైపుణ్యాభివృద్ధి, సాధికారతకు యునిసెఫ్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. 2 లక్షల మంది విద్యార్థులకు వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యునిసెఫ్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో యునిసెఫ్ ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎంవోయూ కుదిరింది. ఉండవల్లిలోని నారా లోకేష్ నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్ ఎస్‌డీసీ, యునిసెఫ్ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు.

ఈ ఒప్పందం ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, యూనిసెఫ్ కలిసి మూడు యువశక్తి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నాయి. యునిసెఫ్, ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ పరస్పర సహకారంతో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ యూత్ హబ్, పాస్‌పోర్ట్ టు ఎర్నింగ్ కార్యక్రమాలను అమలు చేయనున్నాయి. ఏపీ ప్రభుత్వం ప్రతి ఇంటికో వ్యాపారవేత్తను తయారుచేయాలని లక్ష్యంగా సాగుతోంది. ఈ లక్ష్యసాధనలో యునిసెఫ్ ఒప్పందం కీలకంగా మారుతుందని అధికారులు చెప్తున్నారు. యువతలో నూతన ఆవిష్కరణలు, ఇంక్లూజన్, స్థిర జీవనోపాధి అవకాశాలను ఈ కార్యక్రమాలు పెంపొందించనున్నాయి.

ఏపీకి గూగుల్.. చంద్రబాబు కీలక ప్రకటన..

యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ కార్యక్రమం ద్వారా డిగ్రీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్

**2 లక్షల మందికి లబ్ధి..**

చదువుతున్న సుమారు 2 లక్షల మంది యువతలో వ్యాపార నైపుణ్యాలను పెంపొందిస్తారు. అలాగే యూనిసెఫ్ గ్లోబల్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్ పెంచుకునే విషయంలో శిక్షణ ఇవ్వనున్నారు. ఇక యూత్ హబ్ అనేది.. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యం పోర్టల్‌తో అనుసంధానించిన మల్టీలాంగ్వేజ్ డిజిటల్ వేదిక. ఈ వేదిక ద్వారా యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, వాలంటీర్‌షిప్ అవకాశాలను కల్పిస్తారు.

పాస్‌పోర్ట్ టు ఎర్నింగ్ కార్యక్రమం ద్వారా 15 నుంచి 29 ఏళ్ల మధ్య వయసు కలిగిన యువతకు ఉచితంగా అంతర్జాతీయ స్థాయి డిజిటల్, ప్రొఫెషనల్ నైపుణ్య శిక్షణను అందించనున్నారు. మంత్రి నారా లోకేష్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీ నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఎండీ గణేష్ కుమార్, యునిసెఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి కారణం అదేనా



విశాఖ: సింహాచలంలో చందనోత్సవం విషాదంగా మారింది. భారీ వర్షానికి క్యూలైన్‌పై గోడ కూలి ఏడుగురు భక్తులు మరణించారు. పలువురికి గాయాలయ్యాయి. ఈ ఘటనపై ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. గోడ నిర్మాణంలో లోపాలే కారణమని తెలుస్తోంది. దీనిపై విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. పూర్తి నివేదిక కోసం ఎదురుచూస్తున్నారు. బాధ్యులెవరైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని.. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విశాఖ సింహాచలం చందనోత్సవంలో అపశృతి చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. బుధవారం ఉదయం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షానికి రూ.300 టికెట్ క్యూలైన్‌పై గోడ కూలి ఏడుగురు భక్తులు చనిపోయారు. కొందరు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్పందించిన అధికారులు సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడ్డవారిని సమీప ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. ఈఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మినిస్టర్ లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ఏపీ ప్రభుత్వం 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సంగతి తెలిసిందే.

ప్రమాదం చోటు చేసుకున్న సంఘటనాస్థలిని మంత్రులు, అధికారులు, వైసీపీ నేతలు పరిశీలించారు. ఈ ఘటనపై వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. కేవలం 10 రోజుల క్రితమే నిర్మించిన గోడ.. అలా ఎలా కూలిపోయిందంటూ ప్రశ్నిస్తున్నారు. ఇక ఈ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. 72 గంటల్లోగా ప్రమాదానికి సంబంధించి పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. దర్యాప్తు చేయడం కోసం ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు.

జిల్లా కలెక్టర్ సమక్షంలో కమిటీ దర్యాప్తు చేయనుంది. దీనిలో రెవెన్యూ, ఇంజనీరింగ్ నిపుణులు ఉన్నారు. ప్రమాదానికి సంబంధించి అధికారులు ఇప్పటికే ఒక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. గోడ నిర్మాణంలో లోపాలు ఉన్నట్లుగా గుర్తించారు. బాధ్యులు ఎవరైనా సరే కఠిన చర్యలు ఉంటాయని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హెచ్చరించారు. గోడలను పరిశీలించి.. నాణ్యతా లోపాలు ఉన్నట్లుగా గుర్తించారు.

గోడ నిర్మాణం చేసేటప్పుడే సరైన ప్రమాణాలు పాటించలేదని తెలుస్తోంది. గోడ కూలిపోయినప్పుడు ఇటుకలు వేర్వేరుగా పడిపోయి ఉన్నాయి. వాటి మధ్య సిమెంట్ లేనట్టుగా కనిపిస్తోంది. గోడ నిర్మాణం ధృడంగా జరగలేదని సమాచారం. అందుకే వర్షానికి గోడ కూలిపో యినట్లు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు సమాచారం. ఇక కూలిపోయిన గోడకు-క్యూలైన్‌కు దాదాపు మూడు అడుగుల గ్యాప్ ఉంది. వర్షానికి మట్టిపెళ్లలు గోడ మీద పడగానే ఒక్కసారిగా గోడ కూలిపోయింది. వీటన్నింటిని పరిశీలిస్తే.. గోడ కూలడానికి కచ్చితంగా నిర్మాణ లోపమే కారణం అంటున్నారు అధికారులు.

# హైవే పక్కన ఇంట్లోకి దూసుకెళ్లిన కారు..

నెల్లూరు: జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం పెను విషాదాన్ని నింపింది. కోవూరు మండలం పొతిరెడ్డిపాలెం వద్ద కారు అదుపుతప్పి ఇంట్లోకి దూసుకెళ్లడంతో ఆరుగురు దుర్మరణం చెందారు. మృతుల్లో ఐదుగురు వైద్య విద్యార్థులు ఉండటం కలచివేస్తోంది. స్నేహితుడి అక్క నిశ్చితార్థానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు ఇంట్లోకి దూసుకెళ్లిన ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. నెల్లూరు జిల్లా కోవూరు మండల పరిధిలోని నెల్లూరు ముంబయి జాతీయ రహదారిపై ఉన్న పొతిరెడ్డిపాలెం వద్ద ఈ ప్రమాదం జరిగింది. అదుపుతప్పిన కారు.. జాతీయ రహదారి పక్కనే ఉన్న ఇంట్లోకి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు వైద్య విద్యార్థులు, ఇంటిలో నివశిస్తున్న వెంకట రమణయ్య అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో మరో వైద్య విద్యార్థికి గాయాలు కాగా.. ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిసింది.



నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజీలో సెకండియర్ చదవుతున్న ఆరుగురు విద్యార్థులు బుచ్చిరెడ్డిపాలెం లో ఓ శుభకార్యానికి వెళ్లారు. స్నేహితుడి అక్క నిశ్చితార్థానికి వెళ్లి.. కారులో తిరుగు ప్రయాణమయ్యారు. అయితే పొతిరెడ్డి పాలెం వద్దనున్న పెట్రోల్ బంక్ సమీపానికి రాగానే కారు అదుపుతప్పింది. దీంతో హైవే పక్కనే ఉన్న ఇంట్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాద ఘటనలో ఇంట్లో ఉన్న వెంకటరమణయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే చనిపోయాడు. కారులోని విఘ్నేష్, జీవన్, విఘ్నేష్, నరేశ్, అభిసాయి, అభిషేక్, మౌనిత్ రెడ్డి అనే మెడికల్ స్టూడెంట్స్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించగా.. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. అయితే నెల్లూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఐదుగురు విద్యార్థులు చనిపోయారు. మౌనిత్ రెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

ఈ ప్రమాద ఘటనపై కోవూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. అయితే ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థులు ఇలా రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడటంతో వారి కుటుంబాలు గుండెలు పగిలేలా రోదిస్తున్నాయి. బాగా చదువుకుని మంచిపేరు తెచ్చుకుంటారనుకుంటే.. ఇలా అయ్యిందంటూ మృతుల కుటుంబసభ్యులు రోదిస్తున్నారు. మరోవైపు కారు అతివేగమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. దీనిపైనా కోవూరు పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

# 2 నెలలుగా కనిపించని కొడుకు...



అనకాపల్లి: ఓ తల్లికి కొడుకంటే పంచప్రాణాలు.. కొడుకే జీవితం అనుకుంది.. కానీ రెండు నెలలుగా కొడుకు జాడలేదు. రోజూ ఉద్యోగానికి వెళ్లే కొడుకు సాయంత్రానికి ఇంటికి వచ్చేసేవాడు. కానీ ఆ రోజు రాలేదు.. కోడల్ని అడిగితే ఏదో సమాధానం చెప్పింది. రోజులు గడుస్తున్నాయి. ఇంకా వస్తాడు, ఇంకొచ్చేస్తాడు అని అనుకున్న ఆ తల్లికి ఎదురుచూపులే తప్ప కళ్లముందు కన్నకొడుకు కనిపించలేదు. ఇలా రెండు నెలలు ఎదురుచూసిన ఆ తల్లి.. ఇక నిరీక్షించలేకపోయింది. పోలీసులను ఆశ్రయించింది. అలా తనయుడిపై తపనతో ఆ తల్లి చేసిన ఫిర్యాదు.. సభ్య సమాజానికి తెలియకుండా మరుగున పడిన ఓ దారుణాన్ని బయటకు తెచ్చింది.

నేటి సమాజంలో పరిస్థితులు ఎలా దిగజారుతున్నాయో తెలిపే ఘటన ఇది. మానవ సంబంధాలలో నైతిక విలువలు ఎలా పతనమవుతు న్నాయో తెలిపే ఉదంతమిది. అనకాపల్లి జిల్లా ఎలమంచిలిలో జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. కనిపించకుండా పోయిన తనయుడి కోసం ఓ తల్లి మనసు పడిన ఆవేదన.. సభ్య సమాజానికి తెలియని ఓ ఘోరమైన విషయాన్ని బయటకు తెచ్చింది. తాము చేసిన ఘోరం ఎవరికీ తెలియదని.. తమకేమీ కాదని ధైర్యంతో ఉన్న నిందితుల ఆట కట్టించింది. అరచేతిని అడ్డుపెట్టి సూర్యుణ్ని, అబద్ధాలతో సత్యాన్ని దాచలేమని మరోసారి నిరూపితం చేసింది.

అనకాపల్లి జిల్లా ఎలమంచిలికి చెందిన లోవరాజు అనే వ్యక్తి ఫిబ్రవరి నుంచి కనిపించడం లేదు. ఫిబ్రవరి 28వ తేదీ నుంచి కొడుకు కనిపించకపోవటంతో లోవరాజు తల్లి కళావతి తల్లడిల్లిపోయింది. లోవరాజు ఫార్మా కంపెనీలో ఉద్యోగం చేసేవాడు. రోజూ ఉద్యోగానికి వెళ్లే కొడుకు పెందలాడే సరికి ఇంటికి వచ్చేవాడు.. కానీ ఫిబ్రవరి 28వ తేదీ అలా జరగలేదు. కొడుకు ఇంటికి రాకపోవటంతో కోడలిని ప్రశ్నించింది కళావతి. అయితే పాత కేసులో లోవరాజును పోలీసులు తీసుకువెళ్లారని చెప్పింది లోవరాజు భార్య. దీంతో కళావతి కొడుకు ఎప్పుడొస్తాడా అంటూ ఎదురు చూడటం మొదలుపెట్టింది. అయితే రోజులు గడుస్తున్నా కొడుకు ఇంటికి రాకపోవటంతో ఆ తల్లి మనసు ఎందుకో కీడును శంకించింది. తిన్నగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది.. తన కొడుకు కనిపించడం లేదంటూ ఏప్రిల్ 28వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేసింది కళావతి. దీంతో లోవరాజు కోసం పోలీసులు గాలించడం మొదలెట్టారు. ఈ క్రమంలోనే మిస్సింగ్ కేసులు, అనుమానాస్పద మృతి కేసుల గురించి ఆరా తీయటం మొదలెట్టారు.

**చేబ్రోలులో గుర్తు తెలియని మృతదేహం..**

లోవరాజు కనిపించలేదంటూ అతని తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో ఎలమంచిలి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. దర్యాప్తులో కాకినాడ జిల్లా చేబ్రోలు శివారు ప్రాంతంలో మార్చి మూడో తేదీన ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించినట్లు తెలిసింది. బైపాస్‌రోడ్డు పక్కన పంట బోదెలో మృతదేహం కనిపించిందని.. ఎవరో హత్యచేసినట్లుగా గుర్తించారు. చేబ్రోలు పోలీసులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కళావతి చెప్పిన వివరాలు.. చేబ్రోలులో మృతదేహం లభ్యమైన తేదీ దగ్గరగా ఉండటంతో పోలీసులకు అనుమానం కలిగింది. లోవరాజు వయసు, ఎత్తు, చేతికి ఉన్న రాగి కడియం, ఎర్రతాడు సహా ఇతరత్రా వివరాలతో మృతదేహం వివరాలను సరిచూశారు. ఈ క్రమంలో ఆ.మృతదేహం లోవరాజుదేనని ఎలమంచిలి పోలీసులు గుర్తించారు.

**అత్త అనుమానం.. కోడల్ని పట్టించింది..**

ఇక లోవరాజును హత్య చేసిన సంగతిని ఎలమంచిలి పోలీసులు అతని తల్లి కళావతికి తెలియజేశారు. ఎవరో తన కుమారుణ్ని హత్య చేశారని తెలిపారు. దీంతో ఆ తల్లి తల్లడిల్లిపోయింది. అయితే అంత బాధలోనూ తాను చూసిన ఓ ఘటనను పోలీసులకు చెప్పింది కళావతి.. ఆమె ఇచ్చిన ఆధారంతో పోలీసులు తీగలాగితే.. డొంక కదిలింది. అసలు నిందితులు వెలుగులోకి వచ్చారు.. లోవరాజు హత్య వెనుక జరిగిన ఘోరం వెలుగులోకి వచ్చింది. లోవరాజు భార్యకు శాలిపేటకు చెందిన ఓ వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది. దీంతో ఎలాగైనా లోవరాజు అడ్డుతొలగించుకోవాలని వారిద్దరూ నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే లోవరాజును హత్య చేసి.. శవాన్ని 80 కిలోమీటర్ల దూరంలోని చేబ్రోలు శివారు ప్రాంతంలో పడేశారు.

అయితే హత్య చేసిన తర్వాత మృతదేహాన్ని తరలించే సమయంలో లోవరాజు ఇంటి వద్ద రక్తపు మరకలు అయ్యాయి. ఆ రోజు ఈ మరకలకు గుర్తించిన కళావతి.. ఈ రక్తపు మరకలు ఏమిటని కోడలిని అడిగితే.. పిల్లి ఎలుకను చంపిందని ఆమె సమాధానం చెప్పింది. అదే నిజమని అత్తను నమ్మించింది. అయితే పోలీసులకు ఫిర్యాదు చేసిన సమయంలో ఈ రక్తపు మరకల విషయం కూడా కళావతి పోలీసులకు చేరవేసింది. దీంతో లోవరాజు భార్యను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తే.. ఈ హత్యోదంతం వెలుగుచూసింది.

## నేను చనిపోతే ఎమ్మెల్యే కావాలని నాతో ఉన్నవాళ్లే చూస్తున్నారు..

తాడేపల్లిగూడెం: జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను చనిపోతే బాగుండని, తనతో ఉన్నవాళ్లే కోరుకుంటున్నారని అన్నారు. ఉప ఎన్నికలు వస్తే ఎమ్మెల్యే కావాలని అనుకుంటున్నారని అన్నారు. తాను చనిపోయిన తర్వాత ఎమ్మెల్యే కావాలనుకోవటం పర్లేదు కానీ.. బతికు న్నప్పుడే చనిపోవాలని కోరుకోవటం ఏమిటంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి దయాదాక్షిణ్యాలతో ఎమ్మెల్యేను కాలేదన్న బొలిశెట్టి శ్రీనివాస్.. ప్రజామోదంతోనే నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజారిటీ దక్కిందని చెప్పుకొచ్చారు.

పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనతో ఉన్న కొంతమంది నాయకులే తాను చనిపోవాలని కోరుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను చనిపోతే ఉప ఎన్నిక వస్తుందని.. అప్పుడు ఎమ్మెల్యే కావాలని కోరుకుంటున్నారని, ఇది చాలా బాధకరమైన విషయం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తానేమీ వైసీపీ ఎమ్మెల్యేను కాదన్న బొలిశెట్టి శ్రీనివాస్.. తాను ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేనని చెప్పారు.



మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో తనకు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే టికెట్ వచ్చిందని.. ప్రజలు ఆశీర్వదించి నియోజకవర్గం చరిత్రలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించారని గుర్తుచేశారు.

ఎవరి త్యాగాల వల్ల తనకు ఎమ్మెల్యే సీటు రాలేదన్న జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్.. మూడు పార్టీలు కలిపి తనకు విజయాన్ని కట్టబెట్టాయన్నారు. ఎమ్మెల్యేగా గెలిచాక తాడేపల్లిగూడెం నియోజకవర్గ ప్రజల కోసం పనిచేస్తున్నానని చెప్పారు. కొంతమంది అధికారులను ఇబ్బంది పెట్టి, బెదిరించాలని చూస్తున్నారని, అలాంటి పనులను సహించేది లేదని బొలిశెట్టి శ్రీనివాస్ స్పష్టం చేశారు. అధికారులను కాపాడుకోవటం ఎమ్మెల్యేగా తన బాధ్యత అని చెప్పారు. కొంతమంది తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని మరో పిఠాపురం చేస్తామని అంటున్నారని.. తానేమీ చేతులకు గాజులు తొడుక్కుని కూర్చోలేదంటూ బొలిశెట్టి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను స్థలాలు, పొలాలు పూడ్చలేదని.. తనకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజల కోసం పనిచేస్తున్నానని చెప్పారు. ఏ ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్తను కూడా తాను ఇబ్బంది పెట్టడం లేదని.. ఎమ్మెల్యేగా తనకు గౌరవం ఇవ్వాలని కోరారు.

మరోవైపు బొలిశెట్టి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. 1981లో యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ తర్వాత 1999లో తాడేపల్లిగూడెం మున్సిపల్ కౌన్సిలర్‌గా, ఫ్లోర్ లీడర్‌గా బొలిశెట్టి శ్రీనివాస్ పనిచేశారు. 2014లో టీడీపీలో చేరిన బొలిశెట్టి శ్రీనివాస్.. 2014 నుంచి 2019 వరకు మున్సిపల్ ఛైర్మన్‌గా పనిచేశారు. 2019లో జనసేన పార్టీలో చేరి.. తాడేపల్లిగూడెం జనసేన అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2024 ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు నేపథ్యంలో తాడేపల్లిగూడెం సీటు జనసేనకు దక్కింది. దీంతో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన బొలిశెట్టి శ్రీనివాస్ వైసీపీ అభ్యర్థి కొట్టు సత్యనారాయణపై 62492 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారిగా ఎమ్మెల్యే అయ్యారు.

## తల్లికి వందనం అప్పటి నుంచే



ఏపీ: ఏపీలోని టీడీపీ కూటమి ప్రభుత్వం మరో రెండు హామీల అమలుకు సిద్ధమైంది. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పేరిట హామీలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇక అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డీఎస్సీ వంటి హామీలను టీడీపీ కూటమి ప్రభుత్వం అమలు చేసింది. తాజాగా మే నెల నుంచి మరో రెండు పథకాలను అమలు చేసేందుకు సిద్ధమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ మేరకు ప్రకటించారు.

మే రెండో తేదీన రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభోత్సవం జరగనున్న సంగతి తెలిసిందే. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభం జరగనుంది. ఈ నేపథ్యంలో టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బూత్ స్థాయి నేతలతో చంద్రబాబు బుధవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మే నెల నుంచి అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు ప్రారంభించనున్నట్లు చంద్రబాబు క్లారిటీ ఇచ్చారు.

అన్నదాత సుఖీభవ పథకం విషయానికి వస్తే.. కేంద్ర ప్రభుత్వ పథకమైన పీఎం కిసాన్ యోజనతో కలిపి దీనిని అమలు చేస్తామని టీడీపీ కూటమి ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. రైతులకు పెట్టుబడి సాయంగా ఏటా రూ.20 వేలు అందిస్తామని ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి హామి ఇచ్చింది. అందులో భాగంగా పీఎం కిసాన్ యోజనతో కలిపి మూడు విడతలుగా ఈ రూ.20 వేలు సాయం అందించనున్నారు. ఇందులో కేంద్రం వాటా రూ.6000, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.14000 ఉండనుంది. మూడు విడతల్లో ఈ సాయాన్ని రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేయనున్నారు.

మరోవైపు తల్లికి వందనం పథకం కింద పిల్లలను పాఠశాలలకు పంపిస్తే ఏటా రూ.15000 అందిస్తామని టీడీపీ కూటమి హామీ ఇచ్చింది. ఇంట్లో ఎంతమంది స్కూలుకు వెళ్లే విద్యార్థులు ఉంటే అందరికీ ఏటా రూ.15000 చొప్పున అందిస్తామని హామీ ఇచ్చింది. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో.. మే నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే తెలిపింది. తాజా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కూడా ఇదే విషయంపై క్లారిటీ ఇచ్చారు.



## అవకాశం కోసం ఏడాదిన్నర పాటు ఆఫీస్ బయట వేచి చూసిన నాని

వైవిధ్యమైన కథలు, పాత్రలను ఎంచుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతున్న యువ కథానాయకుడు నాని. ఆయన నటుడు కాకముందు సహాయ దర్శకుడిగా పనిచేసిన సంగతి తెలిసిందే. బాపు దర్శకత్వంలో వచ్చిన 'రాధా గోపాళం' చిత్రానికి క్లాప్ అసిస్టెంట్‌గా కెరీర్‌ను మొదలు పెట్టిన నాని ఆ అవకాశం రావడం కోసం ఏకంగా ఏడాదిన్నర పాటు బాపు ఆఫీస్ ముందు రోజూ వేచి చూసేవారట.

"దర్శకులకు మనం ఏదోరకంగా కనిపిస్తూ ఉంటే మర్చిపోకుండా ఉంటారని అనుకునేవాడిని. అందుకు ఏం చేయాలా?అని ఆలోచించా. దీంతో రోజూ ఉదయం 9గంటల కల్లా బాపుగారి ఆఫీస్‌కు వెళ్లేవాడిని. బయట ఉండే కుర్చీల్లో కూర్చొని వాళ్లు ఎప్పుడెప్పుడు బయటకు వస్తారా? అని ఎదురు చూస్తూ ఉండేవాడిని. ఒక్కోసారి రాత్రి 7 గంటల వరకూ వేచి చూసేవాడిని. ఆ సమయంలో నాకు కొంచెం పొట్ట ఉండేది. అలా వేచి చూడటం వల్ల అది మొత్తం పోయింది. ఎలాగంటే, లంచ్ టైమ్‌లో అందరూ ఆఫీస్ నుంచి బయటకు వస్తారు. ఆ సమయంలో నేను బయటకు వెళ్తే ఎవరికీ కనపడను. అందుకని ఏడాదిన్నర పాటు మధ్యాహ్నం భోజనం చేయకుండా బాపుగారు, ఆయన టీమ్ వచ్చినప్పుడు కనపడాలని అలాగే ఉండేవాడిని. చివరిగా ఫైనల్‌గా 'వీడు వదిలేలా లేడు' అని భావించి 'రాధాగోపాళం' చిత్రానికి క్లాప్ అసిస్టెంట్ పోస్ట్ ఇచ్చారు. అది నాకు దక్కిన అదృష్టం. ఎందుకంటే బాపుగారి స్కూలు నుంచి నా కెరీర్ మొదలు పెట్టాలననే ఫీలింగ్ ఎప్పటికీ మర్చిపోను" అని నాని ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు.నాని సినిమాల విషయానికొస్తే, శైలేష్ కొలను దర్శకత్వంలో ఆయన నటించిన తాజా చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. శ్రీనిధిశెట్టి కథానాయిక. మే1 ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. 'హిట్' సిరీస్‌లో భాగంగా వస్తున్న మూడో చిత్రమిది. ఇందులో అర్జున్ సర్కార్ అనే పోలీస్ ఆఫీసర్‌గా నాని కనిపించనున్నారు. దీని తర్వాత శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ప్యారడైజ్'లో నాని నటించనున్నారు.



## ఆద్యంతం నవ్వించే 'సింగిల్'

"ఇంటిల్లిపాదిని కడుపుబ్బా నవ్వించే చిత్రం 'సింగిల్'. కథ, స్క్రీన్‌ప్లే ప్రేక్షకులకు చాలా కొత్త అనుభూతిని అందిస్తుంది" అన్నారు కథానాయకుడు శ్రీవిష్ణు. ఆయన.. కేతిక శర్మ, ఇవానా నాయకానాయికలుగా నటించిన ఈ చిత్రాన్ని కార్తీక్ రాజు తెరకెక్కించారు. అల్లు అరవింద్ సమర్పణలో విద్య కొప్పినీడి, భాను ప్రతాప్, రియాజ్ చౌదరి సంయుక్తంగా నిర్మించారు. వెన్నెల కిశోర్ కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా మే 9న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ.. "కొవిడ్ తర్వాత నుంచి చాలా మంది ఓటీటీలకు అలవాటు పడ్డారు. దాని వల్ల థియేటర్లకు వెళ్లే ప్రేక్షకుల సంఖ్య తగ్గింది. అయితే ఈ మార్పును ఎవరూ ఆపలేరు. సినిమా చాలా బాగుందని టాక్ వస్తే తప్ప సినీప్రియులు థియేటర్లకు రావట్లేదు. కాబట్టి అలా.. చాలా బాగుందనిపించేలా సినిమాలు చేయడం దర్శక నిర్మాతల బాధ్యత. కుటుంబంతో కలిసి హాయిగా థియేటర్స్‌లో ఎంజాయ్ చేసే సినిమా 'సింగిల్'. దీంట్లో శ్రీవిష్ణు, వెన్నెల కిశోర్ కనిపించినప్పుడు నవ్వులు మామూలుగా ఉండవు" అన్నారు. ఆద్యంతం నవ్వించే చిత్రమిదన్నారు నిర్మాత బన్నీవాసు. హీరో శ్రీవిష్ణు మాట్లాడుతూ.. "ఆద్యంతం నవ్వుకుంటూ పిచ్చిపిచ్చిగా ఎంజాయ్ చేసే చిత్రమిది. కుటుంబ ప్రేక్షకుల్ని నవ్వించాలన్న లక్ష్యంతో ఈ సినిమా చేశాం" అన్నారు.

## పరిణీతి ముగించింది

'అమర్‌సింగ్ చమ్కీలా'తో గతేడాది నెట్‌ఫ్లిక్స్ వేదికగా సినీప్రియులను అలరించిన బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా. ఇప్పుడామె మరోసారి ఓటీటీ వేదికగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సిరీస్‌ను నిర్మాత సిద్ధార్థ్ పి.మల్హోత్రా గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సిరీస్ చిత్రీకరణ పూర్తయినట్లు తెలుపుతూ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్టును పంచుకుంది సిరీస్‌బృందం. మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో రెన్సిల్ డి. సిల్వా తెరకెక్కిస్తున్న ఈ సిరీస్‌లో సోనీ రజ్దాన్, జెన్నిఫర్ వింగెట్, హర్లీన్ సేథి, తాహిర్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సిరీస్ పేరును త్వరలో వెల్లడించనున్నట్లు సిరీస్ వర్గాలు తెలిపాయి.



## పహల్గాం దాడి.. బాలీవుడ్ తారల యూకే పర్యటన వాయిదా



కశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల జరిగిన దుర్ఘటన దేశాన్ని కుదిపేసిన సంగతి తెలిసిందే. ఈ దాడిని వ్యతిరేకిస్తూ ఎంతో మంది సినీతారలు వారికి సంబంధించిన ఈవెంట్‌లను వాయిదా వేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో బాలీవుడ్ సెలబ్రిటీలు పాల్గొనే 'బాలీవుడ్ బిగ్ వన్' షో యూకే టూర్‌ను వాయిదా వేశారు. తాజాగా ఈ విషయాన్ని తెలుపుతూ అగ్రకథానాయకుడు సల్మాన్ ఖాన్ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. "కశ్మీర్‌లో ఇటీవల జరిగిన విషాద సంఘటనల దృష్ట్యా వచ్చే నెల 4, 5వ తేదీలలో లండన్‌లో జరగాల్సిన 'బాలీవుడ్ బిగ్ వన్"ను వాయిదా వేయాలని నిర్ణయించుకున్నాం. మా అభిమానులు ఈ ప్రదర్శన కోసం ఎంతగా ఎదురుచూస్తున్నారో మాకు తెలుసు. అయితే ఇలాంటి బాధాకర సమయంలో విరామం ఇవ్వడమే సరైనదని అనుకుంటున్నాం. దీన్ని వాయిదా వేయడం అంత తేలికైన విషయం కాదు. కానీ అందరి క్షేమం మాకు ముఖ్యం. దీని వల్ల అభిమానులు ఏదైనా అసౌకర్యానికి గురైతే మేము వారిని క్షమాపణలు కోరుతున్నాం. త్వరలో ఈ షో కొత్త తేదీలు ప్రకటిస్తాం" అని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. బాలీవుడ్ తారలు కృతిసనన్, మాధురీ దీక్షిత్, వరుణ్ ధావన్, టైగర్ ష్రాఫ్ తదితరులు ఈ వేడుకలో ఆడిపాడనున్నట్లు తెలుస్తోంది.

## అరడజను చిత్రాలు

# లైన్లో పెట్టిన కార్తి..



కోలీవుడ్ స్టార్ సూర్య తమ్ముడిగా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినా తమిళ, తెలుగు ఇండస్ట్రీల్లో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నాడు కార్తి. తొలిచిత్రం 'యుగానికి ఒక్కడు' తోనే తానేంటో నిరూపించుకుని తర్వాత ఆవారా, ఖాకీ, ఖైదీ, సర్దార్, ఊపిరి చిత్రాలతో ఓ రేంజ్‌కి వెళ్లాడు. ముఖ్యంగా ఖైదీ, సర్దార్ చిత్రాలు ఆయన కెరీర్లోనే ఓ మైలురాయిగా నిలిచిపోయాయి. ఇక తొలిసారి తెలుగులో యాక్ట్ చేసిన 'ఊపిరి'లో నాగార్జున కలిసి పోటాపోటీగా నటించాడు. ఈ మధ్యలో వచ్చిన కార్తీ 25వ చిత్రం 'జపాన్' మాత్రం డిజాస్టర్ కాగా... ఆ తర్వాత వచ్చిన 'సత్యం సుందరం' మూవీలో సెంటిమెంటుతో ప్రేక్షకుల్ని ఏడిపించేశాడు.

జయాపయాలతో సంబంధం లేకుండా వరుస సినిమాలను లైన్లో పెడుతున్నాడీ స్టార్ హీరో. ప్రస్తుతం అతడి చేతిలో నాలుగు ప్రాజెక్టులు ఉండగా.. మరో రెండు చర్చల దశలో ఉన్నాయి. ప్రస్తుతం అతడు నటించిన 'వా వాతియార్' మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటోంది. ఈ మూవీ త్వరలోనే రిలీజ్ కానుంది. ఇక 'సర్దార్'కు సీక్వెల్‌గా 'సర్దార్ 2' రానుంది. దీని షూటింగ్ తుది దశకు చేరుకుంది. దీని తర్వాత తమిళ అనే డైరెక్టర్‌తో ఓ మూవీ చేయనున్నాడు. ఆ తర్వాత లోకేష్ కనగరాజ్ డైరెక్షన్లో 'ఖైదీ 2' పట్టాలెక్కనుంది. వీటితో పాటు సుందర్ సి దర్శకత్వంలో మరో ప్రాజెక్టుకి కార్తి పచ్చజెండా ఊపేశాడట.

కోలీవుడ్‌లో దర్శక నిర్మాతగానే కాకుండా నటుడుగానూ రాణిస్తున్నాడు సుందర్ సి. 'అరణ్మనై' ఫ్రాంచైజీలో దెయ్యాలు, ఆత్మల కథలతో సినిమాలు చేస్తూ వరుస హిట్లు అందుకుంటున్నాడు. ఎప్పుడో 12 ఏళ్ల క్రితం విశాల్‌తో తీసిన 'మదగజరాజా' మూవీ మొన్న సంక్రాంతికి విడుదలైన హిట్టు బొమ్మగా నిలిచింది. ఇక సీనియర్ కమెడియన్ వడివేలుతో తెరకెక్కించిన 'గ్యాంగర్స్' మూవీ విడుదలకు సిద్ధమవుతోంది. దీంతో పాటు నయనతారతో 'మూకుతి అమ్మన్ 2' తీస్తున్నాడు. ఈ చిత్రం గతంలో వచ్చిన 'మూకుతి అమ్మన్' చిత్రానికి సీక్వెల్. ఈ సినిమా తెలుగులో

అమ్మోరు తల్లి పేరుతో రిలీజైంది. ఈ సినిమా షూటింగ్ దశలో ఉండగానే కార్తికి కథ వినిపించాడ సుందర్. స్టోరీ లైన్ నచ్చడంతో కార్తీ

వెంటనే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేశాడట. ఇక తెలుగులో నాని నటించిన 'హిట్ 3'లో కార్తీ గెస్ట్ రోల్‌లో కనిపించనున్నట్లు వార్తలొస్తున్నాయి. దీన్నిబట్టి 'హిట్ 4'లో ఆయనే హీరో అయిండొచ్చని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ వార్త నిజమో? కాదో తెలియాలంటే 'హిట్ 3' రిలీజ్ వరకు వేచిచూడాలి. ఒకవేళ 'హిట్' ఫ్రాంఛైజీలో కనుక కార్తికి మూవీ కన్ఫామ్ అయితే ఆయన చేతిలో ఉన్న ప్రాజెక్టుల సంఖ్య అరడజనుకు చేరుతుంది.

## డ్రగ్స్ కేసులో దసరా విలన్ అరెస్ట్



డ్రగ్స్ కేసులో మలయాళ నటుడు షైన్ టామ్ చాకోని కేరళలోని కొచ్చి పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనపై మాదకద్రవ్యాల వినియోగం, కుట్ర నేరాల కింద ఎన్‌డీపీఎస్ యాక్ట్ లోని 27, 29 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. రెండ్రోజుల క్రితం కొచ్చిలోని ఓ హోటల్లో డ్రగ్స్ వినియోగిస్తున్నారన్న సమాచారం రావడంతో నార్కోటిక్ పోలీసుల బృందం తనిఖీలు చేసింది. అయితే పోలీసులు అక్కడికి రావడానికి ముందే చాకో అక్కడి నుంచి పారిపోయినట్లు వార్తలొచ్చాయి. మూడో అంతస్తులో ఉన్న ఆయన కిటికీలో నుంచి రెండో అంతస్తులోకి దూకి అక్కడినుంచి మెట్ల మార్గం గూండా పారిపోయినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీ వైరల్‌గా మారింది. ఈ నేపథ్యంలో విచారణకు హాజరు కావాలంటూ కొచ్చి పోలీసులు ఆయనకు నోటీసులు జారీచేశారు. దీంతో శనివారం ఉదయం 10 గంటలకు తన న్యాయవాదులతో కలిసి షైన్ టామ్ చాకో పోలీసుల ఎదుట హాజరయ్యారు. నాలుగు గంటల పాటు ఆయన్ని విచారించిన పోలీసులు అతడి వెంట్రుకలు, గోళ్ల శాంపిల్స్ తీసుకుని డ్రగ్స్ తీసుకున్నాడా? లేదా? అని తెలుసుకునేందుకు ల్యాబ్‌కి పంపించారు. అలాగే అతడి కాల్‌డేటా, ట్రాకింగ్ హిస్టరీని సేకరించి పరిశీలిస్తున్నారు. మరోవైపు తనకు డ్రగ్ డీలర్ నజీర్‌తో సంబంధాలు ఉన్నాయని చాకో విచారణలో అంగీకరించినట్లు వార్తలొస్తున్నా యి. తనకు అతడే డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడని కూడా చెప్పాడట.

నజీర్‌ను వెతుక్కంటూ పోలీసు లు హోటల్‌కి వచ్చినప్పుడు తాను దొరికిపోతా నన్న భయంతోనే అక్కడి నుంచిపారిపోయినట్లు చెప్పాడట. రైడ్ జరిగిన రోజు నజీర్‌తో రూ.20వేల డ్రగ్స్ లావాదేవీలు జరిపినట్లు పోలీసులు ఆధారాలు చూపించగా.. డ్రగ్స్ తీసుకున్నది నిజమే అయినా ఆరోజు తాను వాడలేదని చెప్పినట్లు సమాచారం. అయితే డ్రగ్స్ తీసుకోనప్పుడు ఎందుకు హోటల్ నుంచి పారిపోయావని ప్రశ్నించగా..

తనపై గూండాలు దాడి చేస్తున్నారేమోనని భయపడి పారిపోయానని సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,